


రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు.





# వెన్నెల - 1

# తెలుగు వాచకం

## ఆరో తరగతి

(ఇతర మాధ్యమాల వారి కోసం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ,
హైదరాబాదు



SCERT TELANGANA

# తెలంగాణ రాష్ట్ర చిహ్నాలు




రాష్ట్ర అధికార ముద్ర



రాష్ట్ర జంతువు 'జింక'



రాష్ట్ర పక్షి 'పాలపిట్ట'



రాష్ట్ర వృక్షం 'జమ్మిచెట్టు'



రాష్ట్ర పుష్పం 'తంగేడుపువ్వు'

## బొమ్మలు చూసి కథ చెప్పండి.

1



2



3



4



SCERT, TELANGANA

# వెన్నెల - I

## తెలుగు వాచకం (ఇతర మాధ్యమాల వారి కోసం)

## ఆరో తరగతి

### సంపాదకమండలి

**డా॥ నందిని సిధారెడ్డి,** పూర్వ అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమీ, హైదరాబాద్.

**శ్రీ దేశపతి శ్రీనివాస్,** ప్రత్యేకాధికారి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**ఆచార్య బన్న అయిలయ్య,** ప్రధానాచార్యులు, ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

**డా॥ ఎస్. రఘు,** అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

### సమన్వయం, విషయనిపుణులు

**సువర్ణ వినాయక్,**
తెలుగు పాఠ్యపుస్తకాల కో-ఆర్డినేటర్,
భాషావిభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**శ్రీమతి తహసీన్ సుల్తానా**
ప్రొఫెసర్,
భాషావిభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

### చిత్రాలు

**కూరెళ్ల శ్రీనివాస్,**
ప్రధానోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా. వెంకటేశ్వరనగర్,
నల్లగొండ జిల్లా.

**బి. కిషోర్ కుమార్,**
ఉపాధ్యాయుడు,
ప్రా.పా. ఊట్కూరు,
నల్లగొండ జిల్లా.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**శ్రీమతి ఎ. శ్రీదేవసేన,** ఐ.ఎ.ఎస్.,
సంచాలకులు,
పాఠశాల విద్యాశాఖ,
తెలంగాణ.

**శ్రీమతి ఎం. రాధారెడ్డి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ ఎస్. శ్రీనివాసాచారి**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం,
తెలంగాణ, హైదరాబాద్.



విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

**"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"**

**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**



SCERT, TELANGANA

© Government of Telangana, Hyderabad

New Edition
*First Published 2023*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 90 G.S.M. Maplitho
Title Page 250 G.S.M. White Art Card

**విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక 2023-24**

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Khairathabad, Hyderabad,
Telangana.

SCERT, TELANGANA

# ముందుమాట

తెలంగాణలో తెలుగు మాతృభాషగా కలిగినవారితోపాటు ఉర్దూ, కన్నడం, మరాఠి, బెంగాలీ, తమిళంతో పాటు గిరిజన భాషలు మాతృభాషగాగల వారు నివసిస్తున్నారు. వీరందరూ తెలుగును నేర్చుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం తెలుగును తప్పనిసరి బోధనాంశంగా నేర్పాలని 2018 మార్చిలో చట్టాన్ని చేసింది. 2018-19 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగును విధిగా బోధించడం కోసం ఇతర మాధ్యమాలకు చెందిన, ఇతర మాతృభాషల విద్యార్థుల కోసం సరళమైన తెలుగువాచకాలను 'తేనెపలుకులు' పేరుతో ప్రభుత్వం పక్షాన రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ తెలుగు వాచకాలను దశలవారీగా రూపొందించింది. ఈ నిర్ణయాల అమలులో భాగంగా 2018-19 విద్యా సంవత్సరం కోసం ఒకటో తరగతికి, 2019-20 విద్యా సంవత్సరం కోసం రెండో తరగతికి, 2020-21 విద్యాసంవత్సరం కోసం మూడో తరగతికి, 2021-22 విద్యాసంవత్సరం కోసం 4వ తరగతికి, 2022-23 విద్యాసంవత్సరం కోసం 5వ తరగతికి 'తేనె పలుకులు-5' ను రూపొందించింది. దీనికి కొనసాగింపుగా 2023-24 కోసం 6వ తరగతి వాచకాన్ని 'వెన్నెల-1' పేరుతో ఆధునీకరించి, రూపొందించింది.

ప్రాథమిక స్థాయిలో పిల్లలు వారి వారి మాతృభాషా సామర్థ్యాలతో పాఠశాలల్లోకి ప్రవేశిస్తున్నారు. వీరికి మొదట తెలుగు భాషను పరిచయం చేయాలి, అనగా భాషను విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం, ఆ తదుపరి చదువడం నేర్పి, రాయడం నేర్పాల్సి ఉంటుంది. 5వ తరగతి వరకు వీటిని పెంపొందించే విధంగా వాచకాలను రూపొందించింది. దీనికి కొనసాగింపుగా 6వ తరగతి వాచకాన్ని రూపొందించింది. వాచకంలో మొత్తం 10 పాఠాలు ఉన్నాయి. వీటిలో మొదటి ఐదు పాఠాలు పునశ్చరణ కోసం ఉద్దేశించినవి. వీటిని అభ్యాసం చేయడం ద్వారా విద్యార్థులు చదువడం, రాయడం చేయగలుగుతారు. పాఠాలను పర్యావరణం, నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక స్పృహ, దర్శనీయ స్థలం, సంస్కృతి వంటి ఇతివృత్తాల ఆధారంగా ఉన్నాయి. ఇవి గేయం, చిత్రకథ, పద్యం, లేఖ, కథ, సంభాషణ మొదలగు ప్రక్రియల్లో ఉన్నాయి. ప్రతి పాఠం చివర భాషాసామర్థ్యాలకు అనుగుణంగా అభ్యాసాలు ఉన్నాయి.

ఆరో తరగతి పూర్తయ్యేసరికి విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాల జాబితా ఈ వాచకం చివర ఉంది. ఇది ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మార్గదర్శిగా ఉంటుంది. ఉపాధ్యాయులు ఈ వాచకాన్ని అర్థవంతంగా, సమర్థంగా ఉపయోగించడానికి వీలుగా 'ఉపాధ్యాయులకు సూచనలు' ఉన్నాయి. ఆరో తరగతి పిల్లలు సంవత్సరాంతానికి తెలుగును విని అర్థం చేసుకోవడం, చదువడం, రాయడం చేయగలగాలి. గేయాలు, పొడుపు కథలు, చిన్న కథలు మొదలగువాటిని చదివి అర్థంచేసుకోగలగాలి. తెలిసిన వాటి గురించి సొంతంగా రాయగలగాలి. వీటిని సాధించడానికి ప్రతి పాఠంలోను వినడం, మాట్లాడడం, చదువడం, రాయడం, పదజాలం, భాషను గురించి తెలుసుకొందాం, సృజనాత్మకత అనే పేర్లతో అభ్యాసాలు ఉన్నాయి.

మాతృభాషను బోధించటంకన్నా పిల్లలకు ద్వితీయభాష నేర్పడంలో ఉపాధ్యాయుల బాధ్యత మరింత ఎక్కువ. కాబట్టి తప్పనిసరిగా పిల్లలచేత విరివిగా మాట్లాడిస్తూ, అవసరమైన బోధనాభ్యసన సామగ్రిని వినియోగించి వీలైనంతమేరకు వాళ్ల మాతృభాషతో అన్వయిస్తూ అర్థమయ్యేట్లు, స్వేచ్ఛగా మాట్లాడుటకు తెలుగు భాషావాతావరణాన్ని కల్పించాలి. అందుబాటులోని బాలసాహిత్యాన్ని పిల్లలచేత చదివించాలి.

ఈ పాఠ్యపుస్తక రూపకల్పనలో పాల్గొన్న సంపాదకమండలి సభ్యులకు ధన్యవాదాలు. దీని రూపకల్పనలో విషయనిపుణులుగా సేవలందించిన భాషావిభాగ సభ్యులకు, పాల్గొన్న ఉపాధ్యాయులు, చిత్రకారులు, డి.టి.పి., లేఔట్ చేసిన వారికి అభినందనలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్తు అభ్యసనానికి అవసరమైన సామర్థ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 10-03-2023 — సంచాలకులు

స్థలం : హైదరాబాద్. — రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.

SCERT, TELANGANA

# ఉపాధ్యాయులకు సూచనలు

- ఈ వాచకాన్ని సమర్థంగా వినియోగించడానికి **"ముందుమాట, పాఠ్యపుస్తకం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలను"** తప్పనిసరిగా చదువాలి.
- వర్ణమాల, గుణింతాలు, ఒత్తులు, సంయుక్తాలు, సంశ్లేషాలు వంటి వాటి పునశ్చరణ కోసం ప్రారంభంలోని 5 పాఠాలలో అభ్యాసాలున్నాయి. వాటిని తప్పకుండా విద్యార్థులతో చేయించాలి. మొదటి 5 పాఠాలు పూర్తయ్యేసరికి విద్యార్థులందరూ తప్పనిసరిగా చదువడం, రాయడం చేయగలుగుతారు.
- ప్రతీ పాఠం చిత్రంతో ప్రారంభమవుతుంది. సూక్తితో ముగుస్తుంది. ప్రతి పాఠానికి సగటున 15 పీరియడ్లు అవసరమవుతాయి.
- పాఠం ప్రారంభంలోని 'బొమ్మను చూడండి, ఆలోచించి చెప్పండి, 'విద్యార్థులకు సూచన'ల్లో ఇచ్చిన అర్థసంగ్రహణ కృత్యాల'కు కలిపి రెండు పీరియడ్లను వినియోగించుకోవాలి.
- పాఠ్యాంశ విషయం గురించి చర్చించి అవగాహన కల్పించడానికి పాఠంలోని విషయం నిడివిని బట్టి 2 నుండి 3 పీరియడ్ల వరకు కేటాయించుకోవాలి. పాఠంలోని విషయం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి చర్చాపద్ధతి, ప్రశ్నోత్తర పద్ధతి, కథాకథనం, ప్రదర్శనా పద్ధతి, నాటకీకరణ వంటి పద్ధతులను ఆయాపాఠాల స్వభావాన్నిబట్టి ఉపయోగించాలి.
- **'భాషాసామర్థ్యాల సాధన'**లో ఇచ్చిన అభ్యాసాలకు మిగతా పీరియడ్లను వినియోగించాలి. వీటిని విద్యార్థులే సొంతంగా చేసేలా చూడాలి.
- వీటి సాధనవల్ల విద్యార్థులలో భాషా సామర్థ్యాలు పెంపొందుతాయి.
- ఉపాధ్యాయులు బోధనా ప్రణాళికలు రూపొందించుకోవాలి. అన్ని పాఠాలను దృష్టిలో పెట్టుకొని వార్షిక ప్రణాళికను, ఒక్కో పాఠం కోసం పాఠ్య ప్రణాళికను రాసుకోవాలి.
- వార్షిక ప్రణాళికలో కింది అంశాలుంటాయి.

  1) తరగతి　　2) సబ్జెక్టు　　3) అవసరమైన పీరియడ్ల సంఖ్య

  4) విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి సాధించాల్సిన 'సామర్థ్యాలు-అభ్యసన ఫలితాలు'

  5) మాసాలవారీగా పాఠాల విభజన

| మాసం పేరు | బోధించే పాఠం | అవసరమైన కాలాంశాలు | అవసరమైన వనరులు / సామగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు, సి.సి.ఇ. |
|---|---|---|---|---|
| | | | | |

  6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు　　7) ప్రధానోపాధ్యాయుని సలహాలు, సూచనలు

- ఒక పాఠాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠ్యప్రణాళికను కింది విధంగా రూపొందించుకోవాలి.

  1) పాఠం పేరు　　2) అవసరమైన పీరియడ్ల సంఖ్య　　3) పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు

  4) పీరియడ్ల వారీగా విభజన

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధన వ్యూహం | సామగ్రి / వివరాలు | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| | | | | |

  5) ఉపాధ్యాయుడి తయారీ, అదనపు సమాచారసేకరణ　　6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు

- ప్రతి పీరియడ్‌లో భాషాబోధనను కింది సోపానాల ప్రకారం నిర్వహించాలి. అవి-

  **I. ఉపోద్ఘాతం** : పలకరింపు, ఉన్ముఖీకరణ / పునశ్చరణ, శీర్షిక ప్రకటన.

  **II. పాఠ్యాంశబోధన చర్చ - అవగాహన** : మౌఖిక సామర్థ్యాల సాధన, కీలక పదాలు, పఠన కృత్యాలు, అవగాహన కృత్యాలు (విషయం పట్ల అర్థం చేయించడం, ఆలోచింపచేయడం, ధ్వని గుర్తింపు).

  **III. పిల్లల అవగాహన పరిశీలన - మూల్యాంకనం.**

- భాషాబోధనను పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయరాదు. పాఠశాల గ్రంథాలయాన్ని, అంతర్జాలాన్ని (ఇంటర్నెట్), సంచికలు, వార్తాపత్రికలు, బాలసాహిత్యం వంటివి ఉపయోగించుకునేలా చూడాలి.
- పాఠశాలలో భాషాభివృద్ధికి దోహదపడే కార్యకలాపాలు, భాషామేళాలు, భాషోత్సవాలు, బాలకవిసమ్మేళనాలు, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, వార్షికోత్సవాలు వంటివి నిర్వహించాలి.

SCERT, TELANGANA

## జాతీయ గీతం

**- రవీంద్రనాథ్ ఠాగూర్**

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

## వందేమాతరం

**- బంకించంద్ర ఛటర్జీ**

వందేమాతరం, వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్ల కుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

## ప్రతిజ్ఞ

**- పైడిమర్రి వేంకట సుబ్బారావు**

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

SCERT, TELANGANA

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**శ్రీ సువర్ణ వినాయక్,** తెలుగు కో-ఆర్డినేటర్,
భాషా విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ.

**గాజుల రవీందర్,** యస్.ఎ., తెలుగు,
ప్ర.ఉ.పా. కార్ఖానగడ్డ, కరీంనగర్.

**పల్లెర్ల రామమోహన రావు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా. వేముల, మహబూబ్‌నగర్ జిల్లా.

**డా॥ వొజ్జల శరత్‌బాబు,** యస్.ఎ., తెలుగు,
ప్ర.ఉ.పా. రాజ్‌భవన్, హైదరాబాద్.

**సంబరాజు రవిప్రకాశ రావు,** ఉపాధ్యాయుడు,
ప్రా.పా. గోవిందాయపల్లె తండా, కడ్తాల్, రంగారెడ్డి.

**ఎల్.ఎం.ప్రసాద్,** భాషోపాధ్యాయుడు,
సి.పి.ఎల్. అంబర్‌పేట్, హైదరాబాద్.

**డా॥ గట్టు త్రివేణి,** భాషోపాధ్యాయిని,
యు.పి.ఎస్. అంగరాజుపల్లె, మంచిర్యాల.

**కె. మనోహరాచారి,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా. కోరుట్ల, జగిత్యాల.

**ఎస్. జ్యోతి,** భాషోపాధ్యాయిని,
ప్ర.ఉ.పా. టి.డి.సింగ్, హైదరాబాద్.

**పల్లి మాధవి,** భాషోపాధ్యాయిని,
ఆత్మకూరి రామారావు భారతీయ విద్యాభవన్,
జూబ్లిహిల్స్, హైదరాబాద్.

**సనా ఫాతిమా,** ఉపాధ్యాయిని,
ఎం.ఎస్.క్రియేటివ్ స్కూల్,
మలక్‌పేట, హైదరాబాద్.

---

**ముఖచిత్రం, డి.టి.పి., లే ఔటు & డిజైనింగ్ : ప్రతిమ పాతూరి,** హైదరాబాద్.

SCERT, TELANGANA

# వెన్నెల - 1


## 6వ తరగతి - విషయసూచిక

### పాఠ్యాంశాలు


| క్ర.సం | పాఠం పేరు | ఇతివృత్తం | ప్రక్రియ | ఉద్దేశ్యం | నెల | పుట |
|---|---|---|---|---|---|---|
| 1. | ఇల్లు | కుటుంబ విలువలు | సన్నివేశ చిత్రం | వర్ణమాల - పునశ్చరణ | జూన్ | 2 |
| 2. | మనమంతా ఒక్కటే | దేశభక్తి | గేయం | వర్ణమాల - సరళ పదాలు | జూలై | 12 |
| 3. | వానాకాలం | ప్రకృతి | గేయం | గుణింతాలు - పునశ్చరణ | ఆగస్టు | 26 |
| 4. | చిట్టి మొక్క | పర్యావరణం | చిత్రకథ | ఒత్తులు - పునశ్చరణ | సెప్టెంబరు | 39 |
| 5. | కోతి బుద్ధి | నైతిక విలువలు | కథ | సంయుక్త, సంశ్లేషాలు - పునశ్చరణ | అక్టోబరు | 52 |
| 6. | అమ్మ | కుటుంబం | గేయం | భాషాసామర్థ్యాల సాధన | నవంబరు | 61 |
| 7. | సింహం - కుందేలు | నైతిక విలువలు | సంభాషణ | భాషాసామర్థ్యాల సాధన | నవంబరు | 68 |
| 8. | వరంగల్ | దర్శనీయ స్థలం | లేఖ | భాషాసామర్థ్యాల సాధన | డిసెంబరు | 76 |
| 9. | సెల్‌ఫోన్ | సామాజిక స్పృహ | సంభాషణ | భాషాసామర్థ్యాల సాధన | జనవరి | 83 |
| 10. | నీతి పద్యాలు | నైతిక విలువలు | పద్యాలు | భాషాసామర్థ్యాల సాధన | ఫిబ్రవరి | 93 |


SCERT, TELANGANA

# 1. ఇల్లు




SCERT, TELANGANA




SCERT TELANGANA

## భాషాసామర్థ్యాల సాధన

## I విని, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం



అ) బొమ్మలో ఎవరెవరున్నారు? వారి పేర్లేమిటి?

ఆ) బొమ్మలోనివారు ఏం చేస్తున్నారు?

ఇ) బొమ్మలో ఏమేమి కనిపిస్తున్నవి?

ఈ) మీ ఇంట్లో ఎవరెవరు ఉన్నారు? వారు ఏం పనులు చేస్తారు?

ఉ) మీ ఇంట్లో ఏయే వస్తువులు ఉన్నవి?

ఊ) ధ్వని గుర్తింపు కృత్యాలు.

1) కింది పదాలను చెప్పినప్పుడు జాగ్రత్తగా వినండి. వాటిలోని అక్షరాలను చెప్పండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| శంకరం | రమణ | కమల | వనజ | సరళ | జడ |
| ఆట | తబల | హంస | పటం | అలమర | చదరంగం |

ఉదా : "సరళ" లో 1వ అక్షరం - స

2వ అక్షరం - ర

3వ అక్షరం - ళ

2) కింది అక్షరాలు ఉన్న కొన్ని పేర్లను చెప్పండి.

| మ | ర | క | ల |

ఉదా : మమత, లడ్డు

(మనుషులు, వస్తువులు, పూలు, తినుబండారాల పేర్లు)

3) చప్పట్లు కొడదాం (ఆట)

( క, మ, ర, ల, త అక్షరాలున్న పేర్లు )

i) మనుషుల పేర్లు చెప్పినప్పుడు చప్పట్లు కొట్టాలి. ఉదా : రమ

ii) ఇతర పేర్లు చెపితే చప్పట్లు కొట్టకూడదు. ఉదా : తబల

iii) ఇలా పేర్లు చెబుతూ ఆటను కొనసాగించాలి.

SCERT, TELANGANA

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం



### అ) కింది బొమ్మలను పదాలతో జతపరచండి.

| | |
|---|---|
|  | అలమర |
|  | తబల |
|  | హంస |
|  | జడ |
|  | చదరంగం |

### ఆ) కింది పదాలను చదువండి.

| | | | |
|---|---|---|---|
| జడ | ఆట | హంస | పటం |
| వనజ | తబల | రమణ | కమల |
| వందన | వనజ | అలమర | చదరంగం |

### ఇ) కింది గళ్ళలోని అక్షరాలను విడివిడిగా చదువండి. వాటిని కలిపి పదాలుగా చదువండి.

| | | | | |
|---|---|---|---|---|
| 1) | క | మ | ల | కమల |
| 2) | ర | మ | ణ | రమణ |
| 3) | వ | న | జ | వనజ |
| 4) | వం | ద | న | వందన |
| 5) | శం | క | రం | శంకరం |
| 6) | స | ర | ళ | సరళ |

SCERT, TELANGANA

| | | | | | |
|---|---|---|---|---|---|
| 7) | జ | డ | | | జడ |
| 8) | త | బ | ల | | తబల |
| 9) | ఆ | ట | | | ఆట |
| 10) | హం | స | | | హంస |
| 11) | ప | టం | | | పటం |
| 12) | అ | ల | మ | ర | అలమర |
| 13) | చ | ద | రం | గం | చదరంగం |

**ఈ) కింది వర్ణమాలను చూడండి. దీనిలో పై పదాలలోని అక్షరాలకు '◯' చుట్టండి.**

| వర్ణమాల | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ | |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | | |
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష | ఱ |

SCERT, TELANGANA

**ఉ) వర్ణమాలలోని మిగిలిన అక్షరాలను స్పష్టంగా చదువండి.**

**ఊ) కింది పదాన్ని చదువండి. అక్షరాల సంఖ్యను చూడండి. గళ్ళలోని సంఖ్యల ఆధారంగా అక్షరాలు లేదా పదాలను రాయండి.**

| అ | ల | మ | ర |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |

1) 'అలమర' ఎన్ని అక్షరాల పదం? ☐

2) 1వ అక్షరం ఏది? ☐

3) 2వ అక్షరం ఏది?

4) 3వ అక్షరం ఏది?

5) 4వ అక్షరం ఏది?

6) 1, 2 అక్షరాలను కలిపి చదువండి.

7) 3, 4 అక్షరాలను కలిపి చదువండి.

8) 4, 3 అక్షరాలను కలిపి చదువండి.

9) 1, 4 అక్షరాలను కలిపి చదువండి.

10) 1, 3, 2 అక్షరాలను కలిపి చదువండి.


11) 3, 2, 3, 2 అక్షరాలను కలిపి చదువండి.

## III రాయడం 

**అ) బొమ్మలను చూడండి. బొమ్మ పేరులోని మొదటి అక్షరాన్ని రాయండి.**

 ________  ________

 ________  ________

 ________  ________

 ________  ________


 ________  ________

 ________  ________

SCERT, TELANGANA





























SCERT, TELANGANA

**ఆ) వర్ణమాల ఆధారంగా "అ" నుండి "ఱ" వరకు అక్షరాలను రాయండి.**

**ఇ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లలోని ఖాళీలలో సరైన అక్షరాలను రాయండి.**



త ☐ ల



జ ☐



హం ☐



అల ☐ ర



ప ☐




చ ☐ రం ☐

## IV సృజనాత్మకత



**అ) కింది బొమ్మను చూడండి. పాప, పాపవాళ్ళ అమ్మ, పాప నాయనమ్మ ముగ్గురూ ఏమి మాట్లాడుకుంటున్నారో ఊహించి సంభాషణలు చెప్పండి.**



SCERT, TELANGANA

## V పదజాలం



**అ) భాషా క్రీడ (అక్షరాలను గుర్తిద్దాం)**

- నల్లబల్లపై వర్ణమాలను రాయాలి లేదా వర్ణమాల చార్టును ప్రదర్శించాలి.
- ఏదైనా ఒక సరళ పదం చెప్పాలి.
- ఒక విద్యార్థిని నల్లబల్ల వద్దకు వచ్చి ఆ పదంలోని అక్షరాలను చూపమనాలి.
- ఇలా ఒక్కొక్క విద్యార్థితో చేయించాలి.
- దీనిని అక్షరాల కార్డులతో కూడా ఆడించవచ్చు.

**ఆ) వర్ణమాలలోని అక్షరాలను చదువండి. వీటిలో కొన్ని అక్షరాలను పలికేటప్పుడు 'పెదాలు' కలుస్తాయి ఆ అక్షరాలు ఏవి? చెప్పండి.**

## VI భాషను గురించి తెలుసుకుందాం



**అ) నాయనమ్మ పేరు "కమల" ... ఇది ఒక వాక్యం.**

**"కమల" ... ఇది ఒక పదం.**

దీంట్లో [క] [మ] [ల] అక్షరాలు ఉన్నవి.

- వాక్యం కొన్ని పదాలతో ఏర్పడుతుంది.
- పదాలు కొన్ని అక్షరాలతో ఏర్పడుతాయి.
- మనం పలికే ధ్వనులకు గుర్తులను ఏర్పరుచుకున్నాం.
- ఆ గుర్తులనే అక్షరాలు అంటాం.
- ఈ అక్షరాలన్నింటినీ కలిపి "వర్ణమాల" అంటారు.
- వర్ణమాలలో "అ" నుండి "ఔ" వరకు గల అక్షరాలను "అచ్చులు" అంటారు.
- [ఁ] [ం] [ః] లను ఉభయాక్షరాలు అంటారు.
- "క" నుండి "ఱ" వరకు గల అక్షరాలను "హల్లులు" అంటారు.

SCERT TELANGANA

**ఆ) కింది గళ్ళలోని అక్షరాలను చదువండి. వాటిలోని అచ్చులు, హల్లులను వేరుచేసి పట్టికలో రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| అ | ఇ | క | బ | ఋ | ఊ |
| గ | ఎ | ల | వ | చ | ద |
| ట | మ | ఏ | ఆ | ఐ | హ |
| ఉ | ప | జ | స | ళ | ఈ |

| అచ్చులు | హల్లులు |
|---|---|
| | |

## ప్రాజెక్టు పని



ఏదైనా ఒక వార్తాపత్రికను సేకరించండి. వాటి శీర్షికలలోని వర్ణమాల అక్షరాలను కత్తిరించండి. చార్టుపై అతికించండి. తరగతి గదిలో ప్రదర్శించండి. వాటిని చదివి వినిపించండి.

## నేనివి చేయగలనా?

- సరళ పదాలలోని అక్షరాల ఆధారంగా ధ్వని భేదాలను గుర్తించగలను. అవును / కాదు
- వర్ణమాలలోని అక్షరాలను చదువగలను. అక్షరాలతో మొదలయ్యే పదాలను గుర్తించగలను. అవును / కాదు
- వర్ణమాల అక్షరాలను రాయగలను. బొమ్మల పేర్లకు సంబంధించిన మొదటి అక్షరాలను రాయగలను. అవును / కాదు
- సన్నివేశ చిత్రం ఆధారంగా సంభాషణ ఊహించి రాయగలను. అవును / కాదు
- వర్ణమాల అక్షరాలను అచ్చులు, హల్లులుగా విభజించగలను. అవును / కాదు

**సూక్తి**

**కుటుంబమే మనకు**
**మొదటి పాఠశాల.**


**– చాణుక్యుడు**

SCERT, TELANGANA



# ౨. మనమంతా ఒక్కటే

**బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి**



SCERT TELANGANA


**కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

1. పై బొమ్మలో పావురాలు ఏం చేస్తున్నాయి?
2. పావురాలు అలా వలతోసహా ఎందుకు ఎగిరిపోతున్నాయి?
3. ఒకవేళ పావురాలు అలా ఎగిరిపోకుంటే ఏం జరుగుతుండవచ్చు?

**విద్యార్థులకు సూచనలు**

- మీ ఉపాధ్యాయులు గేయాన్ని పాడుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి. మీరు కూడా పాడండి.
- పాఠంలోని బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.
- పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీతలు గీయండి.
- వాటి అర్థాల గురించి మీ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి.

మనమంతా ఒక్కటే
మనమంతా ఒక్కటే
మన రంగులు వేరైనా
మన భాషలు వేరైనా
మన మతాలు వేరైనా
మన కులాలు వేరైనా
మన వేషం వేరైనా
మన రక్తం ఒక్కటే
మనమంతా ఒక్కటే
కలిసీమెలిసీ మనమందరం
కలకాలం జీవించాలి
సంఘశక్తిని చాటాలి
దేశగౌరవం పెంచాలి



SCERT, TELANGANA

## భావం

మన దేశంలో ఎన్నోభాషలు మాట్లాడేవారు ఉన్నారు. ఎన్నో మతాలు, కులాలవారు కూడా ఉన్నారు. ఎన్నో భాషలు మాట్లాడుతున్నారు. ఎన్నో రకాల దుస్తులు ధరిస్తున్నారు. ఐనప్పటికీ మనలో ప్రవహించే రక్తం ఒక్కటే! మనం అందరం భారతదేశంలో జన్మించాం. మనమంతా భారతీయులం. అందుకే మనమంతా కలిసిమెలిసి మెలగాలి. ఐకమత్యంగా ఉండాలి. మన శక్తిని చాటాలి. ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలి. మన దేశ గౌరవాన్ని పెంచాలి.

## భాషాసామర్థ్యాల సాధన

### I విని, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం



**అ) "మనమంతా ఒక్కటే" గేయాన్ని రాగంతో అభినయిస్తూ పాడండి.**

**ఆ) "మనమంతా ఒక్కటే" గేయం భావాన్ని సొంతమాటల్లో చెప్పండి.**

**ఇ) మనం అందరం ఎందుకు కలిసిమెలిసి ఉండాలి?**

**ఈ) ధ్వని గుర్తింపు కృత్యాలు.**

1) గేయంలో ఎక్కువసార్లు వచ్చిన పదం ఏది? ఎన్నిసార్లు వచ్చింది?

2) కింది పదాలను చెప్పినప్పుడు జాగ్రత్తగా వినండి. వాటిలోని అక్షరాలను చెప్పండి.

| | | | |
|---|---|---|---|
| మనం | సంఘం | మతం | అందరం |

3) 'మన భాష', 'మన మతం' ఇలాంటి పదాలను విన్నారు కదా! మరికొన్ని పదాలు చెప్పండి.

ఉదా :- మన ఊరు.

4) 'అ' నుండి 'ఔ' వరకు అచ్చులు అంటారు కదా! అలాగే 'క' నుండి 'ఱ' వరకు హల్లులు అంటారు కదా!

అచ్చులు చెప్పినప్పుడు నిల్చోవాలి. ఉదా :- 'అ', 'ఔ'

హల్లులు చెప్పినప్పుడు కూర్చోవాలి. ఉదా :- 'క', చ'

5) అచ్చులతో మొదలయ్యే పదాలు చెప్పండి.

6) హల్లులతో మొదలయ్యే పదాలు చెప్పండి.

SCERT, TELANGANA

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం



**అ) కింది గేయ పంక్తులు తారుమారైనవి. పాఠం ఆధారంగా వాటిని వరుసక్రమంలో రాయండి.**

సంఘశక్తిని చాటాలి

కలిసిమెలిసి మనమందరం

దేశ గౌరవం పెంచాలి

కలకాలం జీవించాలి

________________________________

________________________________

________________________________

________________________________

**ఆ) పాఠం చదువండి. పాఠంలోని వర్ణమాల అక్షరాలకు '◯' చుట్టండి. వాటిని కింది గళ్ళలో రాయండి, స్పష్టంగా పలుకండి.**

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |

SCERT, TELANGANA

**ఇ) కింది గళ్ళలోని అక్షరాలను చదువండి. ఆ అక్షరాల కింది గళ్ళలోని సంఖ్యలను కూడా చదువండి.**

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | బ | క | న | మ | శ | స | ర | వ | ల | ద | ఘ | ం |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |

- 1వ అక్షరం ఏది?
- 3వ అక్షరం ఏది?
- 5వ అక్షరం ఏది?
- 8వ అక్షరం ఏది?
- 'వ' ఎన్నవ అక్షరం?
- 'న' ఎన్నవ అక్షరం?
- 'స' ఎన్నవ అక్షరం?
- 'ఘ' ఎన్నవ అక్షరం?

1) సంఖ్యల ఆధారంగా అక్షరాలను కలుపుతూ పదాలు చదువండి.

- 2, 3 అక్షరాలను కలిపి చదువండి.
- 1, 8 అక్షరాలను కలిపి చదువండి.
- 1, 10 అక్షరాలను కలిపి చదువండి.
- 5, 12 అక్షరాలను కలిపి చదువండి.
- 3, 10 అక్షరాలను కలిపి చదువండి.
- 9, 10 అక్షరాలను కలిపి చదువండి.
- 3, 10, 13 అక్షరాలను కలిపి చదువండి.
- 6, 8, 13 అక్షరాలను కలిపి చదువండి.
- 1, 13, 11, 13 అక్షరాలను కలిపి చదువండి.

2) కింది పదాలను చదువండి. వాటి అక్షరాల కింద సంఖ్యను రాయండి.

| | | |
|---|---|---|
| ర | స | ం |
| 1 | 2 | 3 |

| | | | |
|---|---|---|---|
| వ | ద | న | ం |
| | | | |

| | | |
|---|---|---|
| అ | మ | ల |
| | | |

| | | |
|---|---|---|
| ఘ | న | ం |
| | | |

| | | | |
|---|---|---|---|
| క | ల | క | ల |
| | | | |

| | | | | |
|---|---|---|---|---|
| వ | ం | ద | న | ం |
| | | | | |

| | | | |
|---|---|---|---|
| న | క | న | క |
| | | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| న | ం | ద | న | వ | న | ం |
| | | | | | | |

3) పదాలు తయారుచేద్దాం :-

- మీరు రెండు జట్లుగా ఏర్పడండి.
- ఒకటవ జట్టువారు సంఖ్యలు చెప్పాలి.
- రెండవ జట్టువారు వాటి ఆధారంగా పదాలు చెప్పాలి.
- తరువాత రెండవ జట్టువారు అడగాలి. ఒకటవ జట్టువారు పదాలు చెప్పాలి.
- ఇలా ఆటను కొనసాగించాలి.
- ఎవరు ఎక్కువ పదాలు చెపితే వారు గెల్చినట్లు.

SCERT, TELANGANA

ఈ) కింది బొమ్మల ఆధారంగా పదాలను చదువండి. వాటిలోని అక్షరాలను వర్ణమాల చార్టులో చూపండి.


అల


ఆలయం


ఉంగరం



ఈల


ఊయల


శంఖం


లవంగం


రథం


కంఠం



భవనం


ఫలం



కంకణం


ధనం


కలశం



పనస


దళం


ఢంక


వడ


కమలం


పంజరం

పై పదాలలో ఏ అక్షరం ఎక్కువసార్లు వచ్చింది? ఏ అక్షరం తక్కువసార్లు వచ్చింది?

SCERT, TELANGANA

**ఉ) కింది పదాలను చదువండి. ఇవి ఏ అక్షరంతో మొదలైనవో చెప్పండి. ఆ అక్షరాలను వర్ణమాల చార్టులో చూపండి.**

| | | | | |
|---|---|---|---|---|
| అరక | కమలం | తడక | వలస | తలగడ |
| ఆనప | ఖరం | రథం | శకటం | లతజడ |
| ఇచట | గజం | దవడ | ఉష | ధగధగ |
| ఈయన | ఘటం | ధవళం | సమయం | ఒకటవ |
| ఉలవ | చలనం | నటన | హలం | ఆదరణ |
| ఊయల | ఛలం | పడక | గళం | కలకలం |
| ఎచట | జనం | ఫలకం | క్షమ | చదరంగం |
| ఏడవ | ఝరం | బరమ | అంపం | ఊరవతల |
| ఐదవ | టకటక | భరణం | అలసట | మకరందం |
| ఒర | కంఠం | మడత | అవసరం | నందనవనం |
| ఓడ | డంబం | యమకం | సవరణ | మనం ఆడగలం |
| ఔనట | ఢంక | రగడ | ఆచరణ | మనం చదవగలం |
| అంబరం | కంకణం | లవంగం | కలవరం | మలయపవనం |

**ఊ) పై పదాలలో ఏ అక్షరం ఎక్కువసార్లు వచ్చింది? ఏ అక్షరం తక్కువసార్లు వచ్చింది?**

SCERT, TELANGANA


ఋ) కింది పదాలను చదువండి. వీటిలో సరైన పదాన్ని గుర్తించండి. దాని కింద గీతగీయండి.

| | | | | |
|---|---|---|---|---|
| 1) | ఉగరం | ఉగంరం | ఉంగరం | ఉంగంరం |
| 2) | అందరం | అందంరం | అరదం | అందర |
| 3) | తగడల | తలగడ | తడగల | తలడగ |
| 4) | ఆడలగం | ఆగడలం | ఆలగడం | ఆడగలం |
| 5) | చదరగం | చదంగర | చగరదం | చదరంగం |


## III రాయడం



అ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లను రాయండి.


__________ __________ __________ __________

__________ __________ __________ __________

__________ __________ __________ __________

__________ __________ __________ __________

SCERT TELANGANA

**ఆ) వర్ణమాలలోని అక్షరాలతో పదాలను తయారుచేయండి. కింది పట్టికలో రాయండి.**

| రెండు అక్షరాల పదాలు | మూడు అక్షరాల పదాలు | నాలుగు అక్షరాల పదాలు |
|---|---|---|
| | | |

SCERT, TELANGANA

**ఇ) కింది పట్టికలోని పదాలను చదవండి. వాటితో వీలైనన్ని వాక్యాలను తయారుచేయండి, రాయండి.**

| | | | |
|---|---|---|---|
| ఈ దండ | వండడం | అవసరం | ______ |
| ఆట | ఊగడం | ఆనందం | ______ |
| ఈ పంట | వనజ | పంట | ______ |
| వంట | శనగ | పలక | ______ |
| ఈ పలక | వసంత | దండ | ______ |
| ఊయల | ఆడడం | | |

**ఈ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) కలిసిమెలిసి ఉండటం అంటే ఏమిటి?

2) దేశ గౌరవం పెంచడం అంటే ఏమిటి?

## IV సృజనాత్మకత



**అ) పాఠం ప్రారంభంలోని 'పావురాలు-వల' బొమ్మను చూశారు కదా! దీని ఆధారంగా కథను చెప్పండి. ఆ పావురాలు ఏం మాట్లాడుకుంటున్నవో ఊహించి సంభాషణలు చెప్పండి.**

## V పదజాలం



**అ) కింది పదాలకు అర్థాలు చెప్పండి. రాయండి.**

1) కలకాలం = ____________________

2) సంఘం = ____________________

3) జీవించడం = ____________________

4) గౌరవం = ____________________

**ఆ) కింది పదాలతో సొంతవాక్యాలు చెప్పండి. రాయండి.**

1) మనదేశం : ______________________________________________

2) మనమందరం : ______________________________________________

3) దేశగౌరవం : ______________________________________________

4) కలకాలం : ______________________________________________

**ఇ) కింది పదాలను చదవండి.**

| | | |
|---|---|---|
| న | ట | న |

| | | |
|---|---|---|
| జ | ల | జ |

పై పదాలను ఎటునుండి చదివినా ఒకేలా ఉన్నాయి కదా! ఇలాంటివి మరికొన్ని పదాలను రాయండి.

________________ ________________ ________________

________________ ________________ ________________


SCERT TELANGANA

## ఈ) అంత్యాక్షరి :

- కింది గళ్ళలోని పదాలను చదువండి.

| | | |
|---|---|---|
| అనప | నగ | తబల |
| కలత | పడవ | గడప |
| లలన | పలక | వడ |

- పై పదాలను చదివారు కదా!
- 'అనప'లో చివరి అక్షరం 'ప' ఉంది కదా!
- 'ప'తో మొదలయ్యే పదాన్ని వెతకండి.
- ఇలా అంత్యాక్షరితో పదాలు రాయండి.



## ఉ) తంబోలా ఆట :

- కింది గళ్ళలోని పదాలను చదువండి.

| | | | |
|---|---|---|---|
| అరక | కడవ | తబల | భజన |
| కంఠం | ఝషం | భజన | మమత |
| చదరంగం | ఘటం | సంఘం | రథం |
| ఫలం | ఖరం | పలక | కమలం |

- వీటిలో నుండి ఏవైనా '10' పదాలను మీ నోటుబుక్కులో రాయండి.
- పై గళ్ళలోని పదాల నుండి మీ ఉపాధ్యాయురాలు ఏదైనా ఒక పదం చెపుతుంది.

SCERT, TELANGANA

- మీరు జాగ్రత్తగా వినండి. మీ ఉపాధ్యాయురాలు చెప్పిన పదాల్ని మీరు రాసుకుంటే దానికి '✓' పెట్టండి.
- ఇలా చెప్పినప్పుడు ఎవరి '10' పదాలు ముందు పూర్తయితే వారు గెలిచినట్లు. వారు 'తంబోలా' అనాలి.

## VI భాషను గురించి తెలుసుకుందాం



**అ) కింది పదాలను చదువండి. వాటిలోని మొదటి అక్షరాలను స్పష్టంగా పలుకండి. తేడాను గమనించండి.**

అ ర క - ఆ ట

ఇ ల - ఈ గ

ఉ మ - ఊ య ల

ఎ ర - ఏ డ వ

ఒ క - ఓ డ

- పై పదాలలోని గీతగీసిన మొదటి అక్షరాలను పలుకడంలోని తేడాను గమనించారు కదా!
- వీటిలో 'అ', 'ఇ', 'ఉ', 'ఎ', 'ఒ' అక్షరాలను పొట్టిగా పలుకుతున్నాం కదా! వీటిని **'హ్రస్వాలు'** అంటారు.
- 'ఆ', 'ఈ', 'ఊ', 'ఏ', 'ఓ' అక్షరాలను దీర్ఘం తీస్తూ పలుకుతున్నాం కదా! వీటిని **'దీర్ఘాలు'** అంటారు.

**ఆ) హ్రస్వంతో మొదలయ్యే పదాలను రాయండి.**

__________ __________ __________

__________ __________ __________

**ఇ) దీర్ఘంతో మొదలయ్యే పదాలను రాయండి.**


__________ __________ __________

__________ __________ __________

SCERT, TELANGANA

**ఈ) కింది పదాలను చదువండి.**

| | | | |
|---|---|---|---|
| క | ఖ | కలం - | శంఖం |
| గ | ఘ | గంట - | ఘంటం |
| చ | ఛ | చలం - | పింఛం |
| జ | ఝ | జలం - | ఝషం |
| ట | ఠ | కటకం - | కంఠం |
| డ | ఢ | డమరు - | ఢంకా |
| త | థ | తబల - | కథ |
| ద | ధ | దయ - | ధర |
| ప | ఫ | పలక - | ఫలం |
| బ | భ | బండ - | భజన |




**పై పదాలలో గీత గీసిన అక్షరాలను పలకడంలో తేడా చెప్పండి.**

**"క, గ, చ, జ, ట, డ, త, ద, ప, బ"** వంటి అక్షరాలను తేలికగా పలుకుతాం. ఇట్లా తేలికగా పలికే అక్షరాలను **"అల్ప ప్రాణాక్షరాలు"** అంటారు.

**"ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ , ధ, ఫ, భ "** వంటి అక్షరాలను ఒత్తి పలుకుతాం. ఇట్లా పలికే వాటిని **"మహా ప్రాణాక్షరాలు"** అంటారు.

SCERT, TELANGANA

## ఉ) కింది పదాలను చదువండి.

| | | | |
|---|---|---|---|
| కలం | జడ | ఖరం | సంఘం |
| ఢంక | గడప | చదరం | రథం |
| భవనం | ఫలం | పలక | ఝషం |
| ఘటం | కమలం | తబల | దండ |

పై పదాలలోని మహాప్రాణాక్షర పదాలను, అల్పప్రాణాక్షరాలు మాత్రమే ఉన్న పదాలను వేరుచేసి కింది పట్టికలో రాయండి.

| మహాప్రాణాక్షరాలు ఉన్న పదాలు | అల్పప్రాణాక్షరాలు మాత్రమే ఉన్న పదాలు |
|---|---|
| | |

SCERT, TELANGANA

### ప్రాజెక్టు పని



ఏదైనా ఒక దేశభక్తి పాటను సేకరించండి. దానిని చార్టుపై రాయండి. తరగతి గదిలో పాడి వినిపించండి.

### నేనివి చేయగలనా?

- అచ్చులు, హల్లుల మధ్య ధ్వని భేదాలను గుర్తించగలను. అవును / కాదు
- సరళ పదాలలోని అక్షరాలను గుర్తించగలను, వాటితో ఏర్పడే పదాలను చదువగలను. అవును / కాదు
- బొమ్మల ఆధారంగా వర్ణమాల అక్షరాలతో సరళ పదాలు రాయగలను. అవును / కాదు
- కథా చిత్రం ఆధారంగా సంభాషణను ఊహించి చెప్పగలను. అవును / కాదు
- హ్రస్వాలు, దీర్ఘాలు, అల్పప్రాణాలు, మహాప్రాణాలతో మొదలయ్యే పదాలను గుర్తించి రాయగలను. అవును / కాదు

**సూక్తి**

**ఐకమత్యమే**
**మహాబలం**



# 3. వానాకాలం

## బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి



SCERT TELANGANA

## కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి

1. పై బొమ్మలో ఎవరెవరు ఉన్నారు? ఏమేమి కనిపిస్తున్నాయి?
2. పిల్లలు ఏం చేస్తున్నారు?
3. వానపడుతుంటే మీరు ఏమేమి చేస్తారు?

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మను చూడండి. ఆ బొమ్మ గురించి మాట్లాడండి.
- మీ ఉపాధ్యాయులు గేయాన్ని చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.
- పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
- గీతగీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడిగి తెలుసుకోండి.

వానాకాలం వచ్చిందీ
వరదల కాలం వచ్చిందీ

చల్లని గాలులు తెచ్చిందీ
ఉల్లము 'ఝల్లన' చేసిందీ

వింతలనెన్నో చూపిందీ
సంతోషాన్నీ పంచిందీ

చకచక మేఘాల్ పట్టినవీ
ధగధగ మెరుపులు మెరిసినవీ

బడబడ ఉరుములు ఉరిమినవీ
చిటపట చినుకులు రాలినవీ

నల్లని మేఘం
తెల్లని కొంగలు

పిట్టల కూతలు
పిల్లల ఆటలు

నీటితొ గుంటలు
నిండెను అంతట

ఎక్కడ చూచిన
బెకబెక కప్పలు

పంటకాల్వలూ నిండినవీ
పంట చేలనూ తడిపినవీ

పచ్చగ పంటలు పండునులే
పుడమిని కాంతులు నిండునులే

వానాకాలం వచ్చిందీ
వరదల కాలం వచ్చిందీ॥

– "రెడ్డి రాఘవయ్య గారి
'పూలతోట' బాలల గేయాల నుండి"



SCERT, TELANGANA

## భాషాసామర్థ్యాల సాధన

### I విని, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం



**అ) గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.**

**ఆ) వానాకాలం ఎలా ఉంటుంది?**

**ఇ) ధ్వని గుర్తింపు కృత్యాలు.**

1) కింది అక్షరాల మధ్య తేడాను చెప్పండి.

వ – వా

న – నా

క – కా

‘ ా ’ గుర్తును ‘ఆ’ అని పలుకాలి.

**ఈ) దీర్ఘం ఉన్న మరికొన్ని పదాలు చెప్పాలి. దీర్ఘం ఉన్న అక్షరంతో వచ్చే పదం చెబితే ముందుకు దూకాలి. లేకుంటే వెనుకకు దూకాలి.**

ఉదా :– ‘కాలం’ (ముందుకు దూకాలి)

‘కలం’ (వెనుకకు దూకాలి)

కారం

కరం

వాడ

వడ

**ఉ) కింది పదాల్లో దీర్ఘం ఎన్నవ అక్షరానికి ఉన్నది?**

తాత తరాజు దాబా సీసా ఉపాయం

→ కింది అక్షరాల మధ్య తేడాను గమనించండి.

కి – కీ

కు – కూ

కె – కే

కొ – కో

SCERT, TELANGANA

**ఊ)**

| వా | నా | కా | లం | పం | ట | ల | కా | లం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |

పై వాక్యంలో ఎన్ని అక్షరాలు ఉన్నాయి?

- 1, 4 అక్షరాలు కలిపితే ఏ పదం అవుతుంది?
- 3, 4 అక్షరాలు కలిపితే ఏ పదం అవుతుంది?
- 5, 6 అక్షరాలు కలిపితే ఏ పదం అవుతుంది?
- 1, 9 అక్షరాలు కలిపితే ఏ పదం అవుతుంది?
- 1, 6 అక్షరాలు కలిపితే ఏ పదం అవుతుంది?
- 8, 4 అక్షరాలు కలిపితే ఏ పదం అవుతుంది?

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం



**అ) గేయంలో ఇలాంటి పదాలను గుర్తించండి. వాటిని రాయండి.**

చక చక ______ ______ ______ ______

వచ్చిందీ ______ ______ ______ ______

**ఆ) గేయం ఆధారంగా కింది పదాలను జతచేసి రాయండి.**

| | |
|---|---|
| చల్లని | పంటలు |
| ఉరుములు | మేఘాలు |
| నల్లని | గాలులు |
| పచ్చని | ఉరిమినవీ |

**ఇ) కింది పట్టికలో పై గళ్ళలోని అచ్చులను చదువండి. కింది గళ్ళలోని వాటి గుర్తులను ఎలా పలుకాలో చెప్పండి.**


| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే | ై | ొ | ో | ౌ |

SCERT, TELANGANA

ఈ) కింది బొమ్మల ఆధారంగా పదాలను చదువండి. వాటిలోని అక్షరాలను వర్ణమాల చార్టులో, గుణింతాల చార్టులో చూపండి.


పాప


మిరప



చీమ


మునగ


కూజా



బెండ



మేక


రైలు


బొంగరం


తోక


నౌక


గంప

SCERT TELANGANA

ఉ) కింది పదాలను చదువండి. వాటిలోని గుణింతాక్షరాలను విడిగా పలుకండి. వాటికి '◯' చుట్టండి.

**ఆ – ా**

| | | | |
|---|---|---|---|
| కాగడ | గాలం | తామర | జాతర |
| బాట | నావ | సాగరం | వాసన |
| మాయం | యాతన | నాటకం | జాతకం |

**ఇ – ి**

| | | | |
|---|---|---|---|
| మిరప | గిలక | విమల | జిగట |
| తిలకం | చిటిక | తిరిగి | విదియ |
| జిగురు | కిటికి | జిలకర | బిడియం |

**ఈ - ీ**

| | | | |
|---|---|---|---|
| కీటకం | గీయడం | పీయూషం | దీపావళి |
| పీడనం | నీరజ | జీవితం | చీకటి |
| నీరసం | తీరిక | సీసా | శీతలం |

**ఉ - ు**

| | | | |
|---|---|---|---|
| కుటుంబం | గురక | బురద | పులుపు |
| మురికి | తుడుచు | నులక | శునకం |
| దుకాణం | యువత | గురువు | సుతుడు |

**ఊ - ూ**

| | | | |
|---|---|---|---|
| కూతురు | గూఢచారి | నూకలు | పూజారి |
| దూరటం | బూటకం | మూకుడు | సూచన |
| రూపాయి | నూరడం | బూడిద | చూపడం |

**ఎ - ె**

| | | | |
|---|---|---|---|
| కెరటం | గెలవడం | చెరువు | జెండా |
| తెలుగు | వెలుగు | మెరుపు | పెసర |
| బెరడు | రెండవ | సెలవు | టెంకాయ |

**ఏ - ే**

| | | | |
|---|---|---|---|
| కేశాలు | నేరేడు | దేవుడు | జేజేలు |
| చేనేత | సేవలు | తేయాకు | లేఖనం |
| వేడుక | పేదరికం | సేవకుడు | తేలిక |

SCERT, TELANGANA

**ఐ - ై**

| | | | |
|---|---|---|---|
| కైకేయి | పైసలు | శైలజ | బైరాగి |
| జైనులు | బైబిలు | రైతు | సైకిలు |
| మైదానం | తైలం | వైభవం | సైగలు |

**ఒ - ొ**

| | | | |
|---|---|---|---|
| కొలత | గొంగడి | తొండలు | చొరవ |
| బొంగరం | సొగసు | నొసలు | కొడవలి |
| మొసలి | పొదుపు | లొసుగు | హొయలు |

**ఓ - ో**

| | | | |
|---|---|---|---|
| కోరిక | గోవు | చోరుడు | జోరీగ |
| టోపీలు | తోరణం | దోసిలి | యోధుడు |
| లోపల | సోయగం | బోధన | మోదం |

**ఔ - ౌ**

| | | | |
|---|---|---|---|
| కౌశలం | గౌరవం | పౌడరు | చౌక |
| యౌవనం | నౌకరు | సౌదామిని | గౌతమి |
| లౌకికం | మౌనం | కౌముది | పౌరుడు |

**ఊ) కింది బొమ్మలను చూడండి. సరైన పేరును గుర్తించండి.**




జామకయ జమకాయ జమకయ జామకాయ




రూపయి రూపాయి రుపయి రుపాయి

SCERT, TELANGANA

| | | | | |
|---|---|---|---|---|
|  | దీపవళి | దిపావళి | దిపవళి | దీపావళి |
|  | కొంటెకోతి | కోంటేకోతి | కొంటెకొతి | కోంటెకొతి |
|  | పూలగోను | పులగౌను | పూలగౌను | పూలగోను |

## ఋ) కింది వాక్యాలను చదువండి.

1) రోజూ కథలు చదువాలి.

2) సీత రేగుపండు తింటది.

3) సైదులు భజన చేశాడు.

4) రమణి మైదాకు తీసింది.

5) గౌతమి వంకాయలు కోసింది.

## ఎ) కింది పదాలలో గుణింతాక్షరానికి '◯' చుట్టండి. ఆ అక్షరాలను రాయండి.

ఒకటి ______________ ఆరు ______________

రెండు ______________ ఏడు ______________

మూడు ______________ ఎనిమిది ______________

నాలుగు ______________ తొమ్మిది ______________

ఐదు ______________ పది ______________

SCERT, TELANGANA

## III రాయడం 

**అ) కింది పట్టికలో గుణింతాక్షరాలను రాయండి.**

| అ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | | | | | | | | | | | | |
| క | | | | | | | | | | | | |
| గ | | | | | | | | | | | | |
| చ | | | | | | | | | | | | |
| జ | | | | | | | | | | | | |
| ట | | | | | | | | | | | | |
| డ | | | | | | | | | | | | |
| త | | | | | | | | | | | | |
| ద | | | | | | | | | | | | |
| న | | | | | | | | | | | | |
| ప | | | | | | | | | | | | |
| బ | | | | | | | | | | | | |
| మ | | | | | | | | | | | | |
| య | | | | | | | | | | | | |
| ర | | | | | | | | | | | | |
| ల | | | | | | | | | | | | |
| వ | | | | | | | | | | | | |
| శ | | | | | | | | | | | | |
| ష | | | | | | | | | | | | |
| స | | | | | | | | | | | | |
| హ | | | | | | | | | | | | |
| ళ | | | | | | | | | | | | |

SCERT, TELANGANA

ఆ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లను రాయండి.







______ ______ ______





______ ______ ______


______ ______ ______

ఇ) కింది చిత్రాన్ని చూడండి. పదాలను రాయండి. ఆ పదాలతో వాక్యాలను రాయండి.



SCERT, TELANGANA

**ఈ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) వానలు ఎందుకు కురవాలి?

2) 'వానాకాలం వరదలకాలం' అని ఎందుకు అంటారు?

## IV సృజనాత్మకత




**అ) వానాకాలం రాఖీపండుగ వస్తుంది కదా! రాఖీకి సంబంధించిన గ్రీటింగ్ కార్డు తయారు చేసి ప్రదర్శించండి.**

## V పదజాలం



**అ) 'వాన'తో సంబంధం ఉన్న పదాలను రాయండి.**




**ఆ) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలను రాయండి.**

1) వింత : ______________________

2) సంతోషం : ______________________

3) పంటలు : ______________________

SCERT, TELANGANA

## భాషను గురించి తెలుసుకుందాం



**అ) కింది పదాలను చదవండి. గీత గీసిన అక్షరాల మధ్య ఉన్న తేడా గమనిస్తూ, స్పష్టంగా పలుకండి.**

అ న ప - ఆ ల యం

ఇ ల - ఈ త

ఉ మ - ఊ డ

ఎ లు క - ఏ ను గు

ఒ క - ఓ మ

- పై పదాలలోని అక్షరాలను చదివారు కదా! అచ్చులలో దీర్ఘం తీయకుండ పలికే వాటిని **'హ్రస్వాలు'** అని, దీర్ఘం తీసి పలికే వాటిని **'దీర్ఘాలు'** అని అంటారు.

**ఆ) కింది పట్టికలోని 'హ్రస్వ' అక్షరాలను గుర్తించి వాటికి సున్నా '◯' చుట్టండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ప | వి | ఢ | మా | ఏ | బా |
| కా | ర | ఈ | గ | డీ | ఝ |
| హ | శ | తే | అ | మే | దా |
| స | ఓ | ఇ | ఘ | ఊ | ఎ |
| న | మె | ఐ | చొ | సా | లా |
| ళ | టు | ఠ | జా | భ | య |

**ఇ) కింది పదాలను చదవండి. గీత గీసిన అక్షరాలలోని తేడాను గమనించండి.**

క ల - ఖ ర ం

గ ం ప - ఘ ట ం

చ ల న ం - పి ం ఛ ం

జ న ం - ఝ ష ం

ఆ ట - క ం ఠ ం

SCERT, TELANGANA

త ల - ర థ ం

బ ల ప ం - భ వ న ం

- పై పదాలలో గీత గీసిన అక్షరాలను పలకడంలో తేడా చెప్పండి.
- క, గ, చ, జ, ట, త, ద, ప లు వంటి అక్షరాలను తేలికగా పలుకుతాం. ఇట్లా తేలికగా పలికే అక్షరాలను **"అల్పప్రాణాక్షరాలు"** అంటారు.
- ఖ, ఘ, ఛ, ఝ, ఠ, థ, ఢ, ఫ, భ వంటి అక్షరాలను ఒత్తి పలుకుతాం. ఇట్లా ఒత్తి పలికే వాటిని **"మహాప్రాణాక్షరాలు"** అంటారు.

**ఈ) కింది పదాలలో మహాప్రాణాక్షరాలను గుర్తించి గీత గీయండి.**

| | | |
|---|---|---|
| ఖగం | ధనం | ఘంటం |
| ఝషం | భరణం | రథం |
| ఖండం | దృఢం | లాంఛనం |
| బోధన | పాఠం | సఫలం |

## ప్రాజెక్టు పని



ఏదైన ఒక వాన పాటను సేకరించండి. దానిని చార్టు మీద రాసి ప్రదర్శించండి. మీ తరగతిలో పాడి వినిపించండి.

## నేనివి చేయగలనా?

| | |
|---|---|
| ♦ గేయాన్ని రాగయుక్తంగా, అభినయిస్తూ పాడగలను. | అవును / కాదు |
| ♦ గుణింతాక్షర పదాలను స్పష్టంగా చదువగలను. | అవును / కాదు |
| ♦ ఇచ్చిన బొమ్మలకు పేర్లు రాయగలను. | అవును / కాదు |
| ♦ చిత్రం చూసి వాక్యాలు రాయగలను. | అవును / కాదు |
| ♦ గ్రీటింగ్ కార్డు తయారుచేసి ప్రదర్శించగలను. | అవును / కాదు |

**సూక్తి**

**కష్టపడి పంటలు పండించే**
**రైతన్నలు సుఖంగా ఉంటేనే**
**దేశం సుభిక్షంగా ఉన్నట్లు**

SCERT, TELANGANA



# 4. చిట్టి మొక్క

## బొమ్మను చూడండి – ఆలోచించి చెప్పండి



## కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి

1. పై బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?
2. వాళ్ళు ఏమి చేస్తున్నారు?
3. పిల్లలు ఎందుకు మొక్కను నాటుతున్నారు?

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. బొమ్మల ఆధారంగా కథను చెప్పండి.
- ఉపాధ్యాయుడు కథను చెపుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.
- పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
- గీతగీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడిగి తెలుసుకొండి.



SCERT TELANGANA

అనగనగా ఒక అమ్మాయి. ఆమె పేరు సరిత. ఆమెను అందరూ "చక్కని చుక్క" అంటారు. ఒకరోజు సరిత దారి వెంట పోతున్నది. ఆమెకు దారిలో ఒక మొక్క కనబడింది. ఆ మొక్క విరిగిపడి ఉంది.





ఆ మొక్క వద్ద సరిత కాసేపు నిలబడ్డది. ఆమెకు మెరుపులా ఒక ఆలోచన తట్టింది. చటుక్కున వెనుదిరిగింది.

ఒక చేతిలో కర్ర, తాడు... మరొక చేతిలో నీళ్ల బక్కెట్టు... మొక్క వద్దకు సరిత తిరిగి వచ్చింది.





తాడు సహాయంతో కర్రను మొక్కకు కట్టింది. దానిని చక్కగా నిలబెట్టింది. మొక్క చుట్టూ పాదు తీసింది. తెచ్చిన నీళ్లను మొక్కకు పోసింది. చక్కగా నిలబడ్డ మొక్కను చూసింది. ఎంతో సంబరపడ్డది.



SCERT, TELANGANA

## భాషాసామర్థ్యాల సాధన

## I విని, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం



**అ) 'చిట్టి మొక్క' కథను సొంతమాటల్లో చెప్పండి.**

**ఆ) సరిత మొక్కను కాపాడింది కదా! అది పెరిగి పెద్దగా మారిన తర్వాత ఎలా ఉపయోగపడి ఉంటుంది?**

**ఇ) ధ్వని గుర్తింపు కృత్యాలు.**

1) పాఠంలో 'మొక్క' అనే పదాన్ని చూశారు కదా!

ఆ పదంలో మొదటి అక్షరం ఏమిటి?

రెండవ అక్షరం ఏమిటి?

2) రెండవ అక్షరం 'క్క' కదా! 'క' అక్షరానికి 'క్క' అక్షరానికి తేడా ఏమిటి? 'క' పక్కన 'క' ఒత్తు ( ్క ) వచ్చింది కదా! ఇప్పుడు నేను కొన్ని పదాలు చెప్తాను. ఒత్తు అక్షరాలు చెప్పినప్పుడు చేతిని పైకి లేపండి. ఒత్తు లేని అక్షరం చెప్పినప్పుడు చేతిని ముందుకు చాపండి.

ఒకటి – ఒక్కటి – సిగ – సిగ్గు – అచట – అచ్చట

కను – కన్ను – మర – మర్ర – కల – కల్ల


SCERT, TELANGANA

## II ధారాళంగా చదువడం – అర్థం చేసుకోవడం



**అ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లను చదువండి. ఒత్తు అక్షరాన్ని గుర్తించి 'గుర్తు'ను '  ' లో రాయండి.**

 – నక్క – క్క – ' క ' ఒత్తు

 – మొగ్గ – గ్గ – ' గ ' ఒత్తు

 – పుచ్చకాయ – చ్చ – ' చ ' ఒత్తు

 – గజ్జెలు – జ్జె – ' జ ' ఒత్తు

 - పిట్ట - ట్ట - ‘ ట ’ ఒత్తు

 - గొడ్డలి - డ్డ - ‘ డ ’ ఒత్తు

 - నత్త - త్త - ‘ త ’ ఒత్తు

 - అద్దం - ద్ద - ‘ ద ’ ఒత్తు

 - జొన్న - న్న - ‘ న ’ ఒత్తు

 - కప్ప - ప్ప - ‘ ప ’ ఒత్తు

 - కొబ్బరి - బ్బ - ‘ బ ’ ఒత్తు

 - గుమ్మడి - మ్మ - ‘ మ ’ ఒత్తు

 - పొయ్యి - య్య - ‘ య ’ ఒత్తు

 - తొర్ర - ర్ర - ‘ ర ’ ఒత్తు

SCERT, TELANGANA

 - అల్లం - ల్ల - ‘ ల ’ ఒత్తు ☐

 - గవ్వ - వ్వ - ‘ వ ’ ఒత్తు ☐

 - బస్సు - స్సు - ‘ స ’ ఒత్తు ☐

 - కళ్ళు - ళ్ళు - ‘ ళ ’ ఒత్తు ☐



ఆ) కింది పదాలను చదువండి. ఒత్తు అక్షరాలకు ‘◯’ చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| ముక్క | చక్కిలం | బొక్కెన | లగ్గం |
| అగ్గి | ముగ్గు | ముచ్చట | నిచ్చెన |
| పిచ్చుక | బుజ్జాయి | గజ్జెలు | బుజ్జిమేక |
| గట్టు | చెట్టు | పెట్టె | గడ్డపార |
| బుడ్డి | వడ్డెర | అత్తరు | బత్తాయి |
| సుత్తె | ముద్ద | మిద్దె | సద్దిమూట |
| ఎద్దు | కన్ను | జున్ను | వెన్నెల |
| పప్పు | నొప్పి | బొప్పాయి | అబ్బాయి |
| మబ్బు | బొబ్బలు | మబ్బు | కొమ్మ |
| అమ్మాయి | జమ్మి | నెయ్యి | గొయ్యి |
| వెయ్యేళ్ళు | వెర్రి | గొర్రె | జుర్రు |
| పల్లకి | వెల్లి | మల్లెపూలు | దువ్వెన |
| తుస్సు | లెస్స | కస్సుబుస్సు | పళ్ళెం |
| గొళ్ళెం | చక్కనిచుక్క | చెట్టుకొమ్మ | అన్నదమ్ములు |
| అక్కచెల్లెళ్ళు | కన్నబిడ్డ | చెక్కముక్క | వెన్నముద్ద |
| ఎర్రనిపువ్వు | తియ్యనిబెల్లం | కమ్మనినెయ్యి | బచ్చలిపప్పు |
| బొట్టుపెట్టె | అన్నెంపున్నెం | పచ్చనిచెట్టు | చెత్తబుట్ట |

SCERT, TELANGANA

ఇ) పాఠంలో ఒత్తు అక్షరాలకు ‘○’ చుట్టండి.

ఈ) కింది బొమ్మను తగిన ఒత్తుతో జతపరచండి.

| | |
|---|---|
|  | జ్జె |
|  | ప్ప |
|  | క్క |
|  | స్సు |
|  | ల్లి |
|  | ట్ట |
|  | న్ను |
|  | ర్రం |

SCERT, TELANGANA

**ఉ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల మధ్య తేడా గమనిస్తూ చదువండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| నిచెన | – | నిచ్చెన | కొబరి | – | కొబ్బరి |
| చెపు | – | చెప్పు | చెటు | – | చెట్టు |
| కొయ | – | కొయ్య | కొత | – | కొత్త |
| కమ | – | కమ్మ | అవ | – | అవ్వ |

**ఉ) కింది వాక్యాలను ధారాళంగా చదువండి. ఒత్తు పదాల కింద గీత గీయండి.**

1) రమకు అక్క అంటే మక్కువ.
2) చెట్టు కింద పెద్ద పుట్ట ఉన్నది.
3) ఉల్లి చేసే మేలు తల్లి చేయదు.
4) పెద్దల మాట చద్దిమూట.
5) ఉప్పులేని పప్పు చప్పన.

**ఋ) కింది పదాలను చూడండి. తారుమారైన అక్షరాలను సరిచేసి రాయండి. చదువండి.**

1) లుగఆడ్డ __________ 2) త్రిరకొమీ __________
3) తుమ్మకబ __________ 4) పూమవుల్లె __________
5) యచ్చకాపు __________ 6) మేబుకజ్జి __________
7) పాన్నుజులు __________ 8) క్కచురకూ __________

**ఎ) కింది వాక్యాలను చదువండి. పాఠం ఆధారంగా వరుస క్రమంలో రాయండి.**

1) ఒకరోజు అమ్ములు దారివెంట పోతున్నది.
2) ఆ మొక్క విరిగిపడి ఉంది.
3) ఆమె పేరు అమ్ములు.
4) అనగనగా ఒక అమ్మాయి.
5) ఆమెను అందరూ చక్కని చుక్క అంటారు.
6) ఆమెకు దారిలో ఒక మొక్క కనబడింది.

SCERT, TELANGANA

1. ______________________________

2. ______________________________

3. ______________________________

4. ______________________________


5. ______________________________


6. ______________________________

## III రాయడం



**అ) కింది బొమ్మల పేర్లను రాయండి.**

**ఆ) చిత్రం ఆధారంగా 5 వాక్యాలను రాయండి.**



SCERT, TELANGANA

1. ______

2. ______

3. ______

4. ______

5. ______

ఇ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) సరితను అందరూ ఏమని అంటారు?

______

2) సరిత చేసిన మంచిపని ఏమిటి?

______

## IV సృజనాత్మకత



అ) మొక్కల ఉపయోగాలు తెలుపుతూ, ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, వాటిని కాపాడాలని సూచిస్తూ ఒక పోస్టరును తయారుచేయండి. తరగతి గదిలో ప్రదర్శించండి.

## V పదజాలం



అ) కింది గళ్లల్లో పాఠానికి సంబంధించిన కొన్ని పదాలు ఉన్నవి. వాటిని వెతికి పట్టికలో రాయండి.

| | | | |
|---|---|---|---|
| తా | క | క్క | అ |
| దా | మె | మ్మొ | రి |
| పు | యి | డు | రు |
| పా | ద్ర | మొ | దు |

ఉదా : తాడు


1. ______ 2. ______

3. ______ 4. ______

5. ______ 6. ______

SCERT, TELANGANA

**ఆ) చెట్టుకు సంబంధించిన పదాలను రాయండి. వాటితో వాక్యాలను తయారుచేయండి.**




ఉదా : నీడ – చెట్టు మనకు నీడను ఇస్తుంది.

1. ______________________

2. ______________________

3. ______________________

4. ______________________

5. ______________________

**ఇ) వాక్యాలు తయారు చేద్దామా! కింది గళ్లలోని పదాలను చదువండి.**

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| అమల | మంచి | తరగతి | పుస్తకం | కమల |
| 6 | 7 | 8 | 9 | 10 |
| రాజు | మిత్రులు | కథల | రవి | బొమ్మలు |
| 11 | 12 | 13 | 14 | 15 |
| పిల్లలు | చదువుతున్నది | ఆరవ | ఆడుకుంటారు | చదువుతున్నారు |
| 16 | 17 | 18 | 19 | 20 |
| కలిసిమెలిసి | గీస్తున్నది | సరళ | అందరు | సోము |

1) కింది పదాల సంఖ్యలు చెప్పండి. గడిలో రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా : బొమ్మలు | – | 10 | పిల్లలు | – | |
| ఆరవ | – | | చదువుతున్నది | – | |
| రాజు | – | | కలిసి మెలిసి | – | |

SCERT, TELANGANA

2) ఇచ్చిన సంఖ్యలను చూసి పదాలను చెప్పండి. రాయండి.

ఉదా : 1 - ______ 3 - ______

18 - ______ 19 - ______

2 - ______ 15 - ______

8 - ______ 9 - ______

3) కింది సంఖ్యల ప్రకారం పదాలను చదువండి. వాక్యాలను రాయండి.

ఉదా: 6 - 9 - 2 - 7

రాజు రవి మంచి మిత్రులు

1 - 5 - 13 - 3 - 15

i) ______

11 - 19 - 16 - 14

ii) ______

18 - 10 - 17

iii) ______

4) గళ్లలో ఇచ్చిన పదాల ఆధారంగా మరికొన్ని వాక్యాలను రాయండి. పదాల కింద వాటి సంఖ్య వేయండి.

______

______

______

______

______

SCERT, TELANGANA

## VI భాషను గురించి తెలుసుకుందాం



**అ) కింది పదాలను స్పష్టంగా చదువండి. వీటిలో ఒత్తు ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| నక్క | మచ్చ | సజ్జ | మెట్ట | గడ్డ |
| విత్తనం | సుద్ద | మిన్న | కుప్ప | సబ్బు |
| చెమ్మ | రొయ్య | జెర్రి | చల్లన | బస్సు |

**ఆ) ఇంతకు ముందు మీరు '◯' చుట్టిన ఒత్తు అక్షరాన్ని, దానిలోని హల్లును, ఒత్తు గుర్తును కింది పట్టికలో రాయండి.**

| క్రమ సంఖ్య | పదం | ఒత్తు అక్షరం | హల్లు | ఒత్తు గుర్తు |
|---|---|---|---|---|
| 1 | ఉదా : నక్క | క్క | క | ్క |
| 2 | | | | |
| 3 | | | | |
| 4 | | | | |
| 5 | | | | |
| 6 | | | | |
| 7 | | | | |
| 8 | | | | |
| 9 | | | | |
| 10 | | | | |
| 11 | | | | |
| 12 | | | | |
| 13 | | | | |
| 14 | | | | |
| 15 | | | | |

SCERT, TELANGANA

పట్టికను గమనించారు కదా! ఒక హల్లుకు అదే హల్లు ఒత్తుగా చేరితే వాటిని **'ద్విత్వాలు'** లేదా **'ద్విత్వాక్షరాలు'** అంటారు. ఇప్పుడు మీరు మరికొన్ని ద్విత్వాక్షర పదాలను ఈ కింద రాయండి.

| | | |
|---|---|---|
| ______________ | ______________ | ______________ |
| ______________ | ______________ | ______________ |
| ______________ | ______________ | ______________ |

## ప్రాజెక్టు పని



చెట్టు ఇతివృత్తంగా గల కథ / చిత్రకథను సేకరించండి. తరగతి గదిలో ప్రదర్శించండి.

## నేనివి చేయగలనా?

- 'చిట్టి మొక్క' చిత్రకథను సొంతమాటల్లో చెప్పగలను. — అవును / కాదు
- ద్విత్వాక్షర పదాలను స్పష్టంగా చదువగలను. — అవును / కాదు
- ఇచ్చిన బొమ్మలకు పేర్లను రాయగలను. — అవును / కాదు
- సన్నివేశ చిత్రం ఆధారంగా వాక్యాలు రాయగలను. — అవును / కాదు
- ద్విత్వాక్షర పదాన్ని గుర్తించగలను. హల్లును, ఒత్తును విడదీసి రాయగలను. — అవును / కాదు

**సూక్తి**

పచ్చని చెట్లు

ప్రగతికి మెట్లు

SCERT, TELANGANA



# 5. కోతి బుద్ధి

## బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి



## కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి

1. పై బొమ్మలో ఏం కనిపిస్తున్నాయి?
2. పిల్లవాడు ఏం చేస్తున్నాడు?
3. ఏం జరిగి ఉంటుందో ఊహించి చెప్పండి.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. ఆ బొమ్మ గురించి మాట్లాడండి.
- మీ ఉపాధ్యాయుడు కథను చెపుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.
- పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
- గీతగీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడిగి తెలుసుకొండి.




SCERT TELANGANA

ఒక ఊరిలో ధనవంతుడు ఉండేవాడు. అతను తన డబ్బును మంచి పనులకు ఖర్చు చేసేవాడు. ఆ ఊరిలో గుడి ఉంది. దానిని బాగుచేయించాలని అనుకొన్నాడు. ఆ పని మొదలయ్యింది. ఒకనాడు పనివాళ్ళు ఒక పెద్ద కర్రమొద్దు తెచ్చారు. దానిని కోసి దూలం తయారుచేయాలని అనుకొన్నారు. అందుకోసం ఆ కర్ర మొద్దును రంపంతో కోసి మధ్యమధ్యలో చెక్క మేకులు కొట్టారు. మధ్యాహ్నం అయింది. అందరూ తినడానికి పోయారు.

ఇంతలో అక్కడికి కోతుల గుంపు వచ్చింది. అందులో కొన్ని కోతులు గుడి గోడల మీద పాకుతున్నాయి. కొన్ని చెట్లను ఎక్కి కూర్చున్నాయి. కొన్ని కొమ్మలకు వేలాడుతున్నాయి. మరికొన్ని కొమ్మలను పట్టి ఊగుతున్నాయి. కొన్ని పండ్లను సగం తిని పడేస్తున్నాయి. కొమ్మ నుండి కొమ్మకు చెంగు చెంగున దుంకుతున్నాయి. పండ్లు ఇగిలిస్తున్నాయి. బెదిరిస్తున్నాయి. అరుస్తున్నాయి. ఉరుకుతున్నాయి. తలలో పేలు చూస్తున్నాయి. దేని గోల దానిదే.

అందులో ఒక కోతి వచ్చి దూలంపై కూర్చుంది. మేకుతో చీల్చిన దూలం సందులో దాని తోక ఉంది. కోతి చెక్క మేకును చూసింది. దానికి ఊరికే ఉండబుద్ధికాలేదు. వాళ్ళ పని తాను చేయబోయింది. వెంటనే రెండు చేతులతో మేకును పట్టుకొంది. బలంగా కదిలిస్తూ పైకి లాగింది. ఇంకేముంది మేకు దాని చేతుల్లోకి వచ్చింది. కాని దాని తోక దూలం సందులో ఇరికింది. ఇంక దాని బాధ అంతా ఇంతా కాదు. విలవిలలాడింది. అరిచింది, అరిచింది. చివరకు ప్రాణాలను విడిచింది.



SCERT TELANGANA

## భాషాసామర్థ్యాల సాధన

## I విని, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం



**అ) కోతి బుద్ధి కథను సొంతమాటల్లో చెప్పండి.**

**ఆ) మీకు ఏయే జంతువులంటే ఇష్టం? ఎందుకో చెప్పండి.**

**ఇ) ధ్వని గుర్తింపు కృత్యాలు.**

- కింది పదాలలో గీత గీసిన అక్షరాలను స్పష్టంగా పలుకండి.

  1) మర్కటం            2) వస్త్రం

- మర్కటం పదంలో ఒత్తున్న అక్షరం ఏది?

  ఒత్తున్న అక్షరం 'ర్క' కదా! 'ర' అక్షరానికి 'ర్క' అక్షరానికి తేడా ఏమిటి? 'ర' పక్కన 'క' ఒత్తు ( ్క ) వచ్చింది కదా! ఇప్పుడు 'ర' అక్షరాన్ని 'ర్క' అక్షరాన్ని తేడా గమనిస్తూ ఉచ్చరించండి.

  అలాగే 2వ పదంలో ఒత్తులున్న అక్షరం ఏది? ఒత్తులున్న అక్షరం 'స్త్ర' కదా! 'స' అక్షరానికి 'స్త్ర' అక్షరానికి తేడా ఏమిటి? 'స' పక్కన 'త' ఒత్తు ( ్త ) మరియు 'ర' ఒత్తు ( ్ర ) వచ్చాయి కదా!

  ఇప్పుడు 'స' అక్షరాన్ని 'స్త్ర' అక్షరాన్ని తేడా గమనిస్తూ ఉచ్చరించండి.

- ఇప్పుడు నేను కొన్ని పదాలు చెప్తాను. ఒక ఒత్తు ఉన్న పదం చెప్తే చేయి ముందుకు చాపండి. రెండు ఒత్తులు ఉన్న పదం చెప్తే గుండ్రంగా తిరగండి.

| | | | | |
|---|---|---|---|---|
| రత్నం | రాత్రి | అస్త్రం | పర్వతం | ఇస్త్రీ |
| పుస్తకం | పద్మ | మేస్త్రి | శాస్త్రం | నాట్యం |

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం



**అ) పాఠం చదువండి. ఒత్తు పదాల కింద గీత గీయండి.**

**ఆ) కింది పదాలను చదువండి.**

| | | | |
|---|---|---|---|
| కర్మ | శాస్త్రం | నక్షత్రం | అస్త్రం |
| స్త్రీ | అగస్త్యుడు | మత్స్యం | జ్యోత్స్న |
| విద్యార్థి | సూర్యుడు | కర్పూరం | చక్రం |
| రాష్ట్రం | పర్వతం | నేస్తం | సామర్థ్యం |

పై పదాలలో ఒక హల్లుకు వేరే హల్లు ఒత్తుగా వచ్చిన అక్షరానికి గీత గీయండి. అదే విధంగా ఒక హల్లుకు రెండేసి ఒత్తులున్న అక్షరాలకు సున్నా చుట్టండి. వాటిని వేరు చేసి రాయండి.

SCERT, TELANGANA

**ఇ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల మధ్య తేడా గమనిస్తూ చదువండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| కరూరం | – | కర్పూరం | విశం | – | విశ్వం |
| కారికుడు | – | కార్మికుడు | దారం | – | ద్వారం |
| తాగం | – | త్యాగం | సామి | – | స్వామి |
| విద | – | విద్య | చరిత | – | చరిత్ర |
| పాను | – | పాన్పు | జరం | – | జ్వరం |

**ఉ) కింది వాక్యాలు చదువండి. పాఠం ఆధారంగా వరుస క్రమంలో రాయండి.**

1) మేకు దాని చేతుల్లోకి వచ్చింది.

2) అక్కడికి కోతుల గుంపు వచ్చింది.

3) ప్రాణాలను విడిచింది.

4) దూలము మధ్యమధ్యలో చెక్క మేకులు కొట్టారు.

5) గుడిని బాగుచేయించాలని అనుకొన్నాడు.

6) దాని తోక దూలం సందులో ఇరికింది.

7) ఒక ఊరిలో ధనవంతుడు ఉండేవాడు.

1. ____________________

2. ____________________

3. ____________________

4. ____________________

5. ____________________

6. ____________________

7. ____________________

SCERT, TELANGANA

## III రాయడం 

**అ) కింది వాక్యాలలో గీత గీసిన పదం తప్పుగా ఉన్నది. సరిచేసి గీతల్లో రాయండి.**

1) <u>సూరుడు</u> తూర్పున ఉదయిస్తాడు.

______________________________

2) తెలంగాణ <u>రాష్టం</u> జూన్2, 2014న ఏర్పడింది.

______________________________

3) నేను కథల <u>పుసకం</u> చదివాను.

______________________________


4) మనకు 1947లో <u>స్వాతంత్రం</u> వచ్చింది.

______________________________

5) <u>నక్షతాలు</u> ఆకాశంలో ఉంటాయి.

______________________________

**ఆ) కింది బొమ్మలను చూడండి. సంయుక్త, సంశ్లేష అక్షరాలు వచ్చేలా వాటి పేర్లు రాయండి.**




______________________________



______________________________



______________________________



______________________________

SCERT, TELANGANA

**ఇ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) కోతి చేసిన పని ఏమిటి?

2) ఈ కోతి వల్ల ఏమి తెలిసింది?

## IV సృజనాత్మకత

**అ) బొమ్మలను చూసి కథ చెప్పండి.**



SCERT, TELANGANA

## V పదజాలం




**అ) కింది పదాలతో సొంతవాక్యాలను రాయండి.**

1) విలవిలలాడడం : ______________________________

2) బెదిరించడం : ______________________________

**ఆ) ఊరికి సంబంధించిన పదాలను రాయండి.**




SCERT, TELANGANA

**ఇ) సూచనల ఆధారంగా పదాలను రాయండి.**

1) భర్తను ఇలా కూడా పిలుస్తారు. [ ______ తి ]

2) ఏదైనా ఎక్కువగా చేస్తే ఇలా అంటారు. [ ______ తి ]

3) బుద్ధికి సమాన పదం... [ ______ తి ]

4) సన్యాసి అంటే... [ ______ తి ]

**ఈ) కింది పదాలను చూడండి. సరైన పదానికి '◯' చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 1) | కొమ | కోమ్మ | కొమ్మ | కుమ్మ |
| 2) | మధ్యన్నం | మధ్యాహ్నం | మధాయన్నాం | మధ్యన్నం |
| 3) | పండలు | పడ్లు | పండ్లు | పిండు |
| 4) | చేట్లు | చెట్లు | చెటులు | చెట్లలు |

ఆ) కింది పదాలకు సమాన అర్థాలు రాయండి.

1) ధనం = ______________________

2) గుడి = ______________________

3) ఊరు = ______________________

4) గుంపు = ______________________

5) పండు = ______________________

## VI భాషను గురించి తెలుసుకుందాం



అ) కింది పదాలను స్పష్టంగా చదువండి. ఒత్తు అక్షరాలకు ‘◯’ చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| శక్తి | ధర్మం | మూర్ఖుడు | న్యాయం | వ్యక్తిత్వం |
| సూర్యరశ్మి | ఖడ్గం | కృష్ణార్జునులు | ధృతరాష్ట్రుడు | |

సున్నా చుట్టిన అక్షరాలను గమనించారు కదా! ఇట్లా ఒక హల్లుకు మరొక హల్లు ఒత్తుగా చేరితే దాన్ని **‘సంయుక్తాక్షరం’** అంటారు.

ఆ) కింది పదాలను స్పష్టంగా చదువండి. ఒత్తు ఉన్న పదాలకు గీత గీయండి.

| | | | | |
|---|---|---|---|---|
| జ్యోత్స్న | కర్పూర | అస్త్రం | ఈర్ష్య | సామర్థ్యం |

గీత గీసిన పదాలను గమనించారు గదా! ఇట్లా ఒక హల్లుకు రెండు ఒత్తులు చేరితే వాటిని **‘సంశ్లేష’** అక్షరాలు అంటారు.

ఇ) కింది పట్టికలో ఉన్న సంయుక్త, సంశ్లేష అక్షరాల పదాలను వేరుచేసి రాయండి.

| | | | |
|---|---|---|---|
| సౌమ్య | అగస్త్యుడు | స్పష్టం | కల్పన |
| సంస్కృతి | యంత్రం | నాట్యం | లక్ష్యం |
| చార్మినారు | ఈశ్వరుడు | ఉజ్జ్వల | తత్త్వం |

SCERT, TELANGANA

| సంయుక్తాక్షర పదాలు | సంశ్లేషాక్షర పదాలు |
| --- | --- |
| | |

## ప్రాజెక్టు పని



వార్తాపత్రికలలో సంయుక్తాక్షర, సంశ్లేషాక్షర పదాలను సేకరించి, వాటిని చార్టు మీద రాసి ప్రదర్శించండి. చదివి వినిపించండి.

## నేనివి చేయగలనా?

- కోతి బుద్ధి కథను సొంతమాటల్లో చెప్పగలను. అవును / కాదు
- సంయుక్త, సంశ్లేష అక్షరాలను స్పష్టంగా చదువగలను. భేదాన్ని గుర్తించగలను. అవును / కాదు
- ఇచ్చిన బొమ్మలకు పేర్లను రాయగలను. అవును / కాదు
- పదాలకు అర్థాలను రాయగలను. అవును / కాదు
- ప్రశ్నలకు జవాబులు రాయగలను. అవును / కాదు

**సూక్తి**

**చెడుపకురా**
**చెడేవు**

SCERT, TELANGANA



# ౬. అమ్మ

## బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి




## కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి

1. పై బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?
2. పిల్లలు ఏం చేస్తున్నారు?
3. అమ్మ ఏం చేస్తుంది?

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. ఆ బొమ్మ గురించి మాట్లాడండి.
- మీ ఉపాధ్యాయుడు గేయాన్ని రాగయుక్తంగా చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.
- గేయాన్ని చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
- గీతగీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడిగి తెలుసుకొండి.

SCERT TELANGANA



అమ్మ వంటి దైవము లేనే లేదు
అమ్మకు ఏదీ సరి కానే కాదు

అమ్మ చూపు చల్లన, అమ్మ చేయి చల్లన
అంతులేని ప్రేమ పంచు అమ్మ మనసు చల్లన
అమ్మకు దండం పెడితే అంతా శుభమే
అమ్మ దీవెనలు ఉంటే అన్నిట జయమే

అమ్మ ఈయకుంటె మనకు జన్మ ఉన్నదా?
అమ్మ చేయకుంటె మనకు బతుకు ఉన్నదా?
అమ్మ తోడుంటే ప్రతి రోజూ పండుగే
అమ్మను పట్టించుకోక బతికున్నా దండుగే

SCERT TELANGANA

## భాషాసామర్థ్యాల సాధన

## I విని, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం



**అ) అమ్మను దైవంతో ఎందుకు పోల్చుతారు?**

**ఆ) ధ్వని గుర్తింపు కృత్యాలు :**

1) పాఠంలో అమ్మ, జన్మ అనే పదాలను చూశారు కదా! 'అమ్మ' పదంలో 'మ' పక్కన 'మ' ఒత్తు (్మ) వచ్చింది. కాబట్టి దానిని ద్విత్వము అంటారు. 'జన్మ' పదంలో 'న' పక్కన 'మ' ఒత్తు (్మ) వచ్చింది. కాబట్టి దానిని సంయుక్తం అంటారు. ఈ విషయాన్ని ఇంతకుముందు పాఠాలలో నేర్చుకున్నాం కదా!

2) ఇప్పుడు నేను కొన్ని పదాలు చెప్తాను. 'మ' ద్విత్వాక్షర పదం చెప్తే ఒకసారి చప్పట్లు కొట్టండి. 'మ' సంయుక్తాక్షర పదం చెప్తే రెండు సార్లు చప్పట్లు కొట్టండి.

కమ్మ, విస్మయం, చెమ్మ, ఆత్మ, తుమ్మ, పద్మము, సమ్మతి, సన్మానం.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం



**అ) గేయాన్ని చదువండి. ఒత్తు అక్షరాల కింద గీత గీయండి.**

**ఆ) గేయం చదువండి. కింది ఖాళీలను పూరించండి.**

1) అంతులేని __________ పంచు అమ్మ __________ చల్లన.

2) అమ్మను __________ బతికున్నా దండుగే.

3) అమ్మ దీవెనలు __________ అన్నిట __________.

4) అమ్మ __________ మనకు __________ ఉన్నదా?

5) అమ్మకు ఏదీ __________ కానే కాదు.

**ఇ) కింద ఇచ్చిన గేయ పాదాలు తారుమారైనాయి. సరిచేసి రాయండి.**

"అమ్మ తోడుంటే ప్రతి రోజూ పండుగే
అమ్మ చేయకుంటె మనకు బతుకు ఉన్నదా?
అమ్మను పట్టించుకోక బతికున్నా దండుగే
అమ్మ ఈయకుంటె మనకు జన్మ ఉన్నదా?"

SCERT, TELANGANA

“ ______________________________

______________________________

______________________________

______________________________ ”

**ఈ) కింది పట్టికలోని వాక్యాలను చదువండి. మీ అమ్మ చేసే పనులకు ఎదురుగా (✓) పెట్టండి లేకుంటే (✗) పెట్టండి.**

| | |
|---|---|
| ♦ మాకోసం వంట చేస్తుంది. | |
| ♦ మా బట్టలు ఉతుకుతుంది. | |
| ♦ మా ఇంటిని శుభ్రంగా ఉంచుతుంది. | |
| ♦ మమ్మల్ని బడికి పంపుతుంది. | |
| ♦ మాతో ప్రేమగా మాట్లాడుతుంది. | |
| ♦ మా ఇంటికి వచ్చే వారికి మర్యాద చేస్తుంది. | |
| ♦ మా బంధువులతో కలిసిమెలిసి ఉంటుంది. | |
| ♦ మాకు కథలు చెబుతుంది. | |
| ♦ మమ్మల్ని ఆనందంగా ఉంచుతుంది. | |

SCERT, TELANGANA

## III రాయడం



**అ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) మీ అమ్మను గురించి రాయండి.

2) మీ అమ్మకు మీరు ఎలా సహాయం చేస్తారు?

3) అమ్మ ఎందుకు గొప్పదని అనుకుంటున్నారు?

## IV సృజనాత్మకత

**అ) కింది చిత్రాన్ని చూడండి. కథ రాయండి.**




## V పదజాలం

**అ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలను గుర్తించి బ్రాకెట్లలో రాయండి.**

1) రంగులతో హోళీ <u>ఉత్సవం</u> జరుపుకుంటాము. ( )

ఎ) చదువు బి) పండుగ సి) పూజ

2) గుడిలో <u>దైవం</u> ఉంటాడు. ( )

ఎ) పూజారి బి) దేవుడు సి) ఆలయం

**అ) కింది పదాలతో సొంతవాక్యాలను రాయండి.**

1) శుభం : ____________________

2) జయం : ____________________

**ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలను రాయండి.**


| | | | | |
|---|---|---|---|---|
| అ | త | దై | వ | ము |
| దీ | మ్మ | చ | బ | పం |
| వె | జ | ల్ల | తు | డు |
| న | యం | న | కు | గ |
| శు | భం | ణ | జ | న్మ |

ఉదా : అమ్మ

1. ____________________
2. ____________________
3. ____________________
4. ____________________
5. ____________________

SCERT, TELANGANA

ఈ) "కుటుంబం' లో ఎవరెవరు ఉంటారో '◯' లో రాయండి.




## VI భాషను గురించి తెలుసుకుందాం 

**భాషాభాగాలు :**

- వ్యక్తుల పేర్లను, ప్రాంతాల పేర్లను, వస్తువుల పేర్లను తెలిపే పదాలను **'నామవాచకాలు'** అంటారు.

  ఉదా : నిర్మల, రాము, అమీనా, అలమర, పీట, మామిడి, అనాస, హైదరాబాద్, ఢిల్లీ మొదలగునవి.

- నామవాచకాలకు బదులుగా వాడే పదాలను **'సర్వనామాలు'** అంటారు.

  ఉదా : ఆమె, అతడు, నేను, మీరు, ఇది, అది, ఇక్కడ, అక్కడ, మనము, మేము మొదలగునవి.

- గుణాలను తెలిపే పదాలను **'విశేషణం'** అంటారు.

  ఉదా : హర్ష తెలివైన అబ్బాయి.

  హిమాలయాలు అందమైన పర్వతాలు.

SCERT, TELANGANA

**అ) కింది వాక్యాలను చదువండి. గీత గీసిన పదం ఏ భాషాభాగమో బ్రాకెట్లలో రాయండి.**

ఉదా: లలిత కవితలు రాస్తుంది. ( నామవాచకం )

1) అతడు చెక్క బొమ్మలు తయారు చేస్తాడు. (   )

2) నిమ్మకాయ పుల్లగా ఉంటుంది. (   )

3) కీర్తన కంప్యూటర్‌లో ప్రాజెక్టుపని చేస్తుంది. (   )

4) మనం అందరం కలిసి జంతు ప్రదర్శనశాలకు వెళ్లాము. (   )

5) పూజ మంచి అమ్మాయి. (   )

## ప్రాజెక్టు పని



అమ్మ గొప్పదనాన్ని తెలిపే ఏదైనా గేయాన్ని లేదా పాటను లేదా పద్యాన్ని సేకరించి, తరగతిలో ప్రదర్శించండి. చదివి వినిపించండి.

## నేనివి చేయగలనా?

- గేయాన్ని రాగయుక్తంగా పాడగలను. అభినయం చేయగలను. అవును / కాదు
- తారుమారైన గేయపాదాలను సరిచేసి రాయగలను. అవును / కాదు
- పాఠం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు చెప్పగలను, రాయగలను. అవును / కాదు
- చిత్రాన్ని చూసి కథ రాయగలను. అవును / కాదు
- నామవాచక, సర్వనామ, విశేషణ పదాలను గుర్తించి రాయగలను. అవును / కాదు

**సూక్తి**

**"తల్లిని మించిన దైవం లేదు."**

SCERT, TELANGANA



# 7. సింహం - కుందేలు

## బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి



SCERT TELANGANA

## కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి ?

1. చిత్రంలో కనిపిస్తున్నదేమిటి?
2. ఇందులో ఎవరు ఎవర్ని పట్టుకున్నారు?
3. ఇద్దరిలో ప్రమాదం ఎవరికి?
4. కొంగ, ఎండ్రి ఇద్దరిలో ఎవరిని మీరు తెలివిగలవారిగా భావిస్తున్నారు?

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మను చూడండి. విషయాన్ని ఊహించండి.
- పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాల కింద గీతలు గీయండి.
- అర్థం కాని విషయాల గురించి మీ మిత్రులతో చర్చించండి లేదా మీ ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకొండి.

**(సింహం గుహలో కోపంగా ఎదురుచూస్తుంటుంది. ఆలస్యంగా వచ్చిన కుందేలు భయపడుతూనే సింహం ముందు వచ్చి నిలిచింది.)**

సింహం : ఏమిటి ఈ ఆలస్యం? ఈ సింహం అంటే భయం లేదా?

కుందేలు : క్షమించండి మృగరాజా! భయం ఉంది కాబట్టే ఆలస్యంగానైనా వచ్చాను.

సింహం : అదేంటి... తలతిక్క మాటలు? ఒప్పందం ప్రకారం సమయానికి వచ్చి నా ఆకలి తీర్చాలని తెలియదా?

కుందేలు : తెలుసు మృగరాజా! నేను సమయానికే బయలుదేరాను. కానీ... దారిలో ఇంకో మృగరాజు ఎదురైంది. బయటపడేసరికి ఆలస్యమైంది.

సింహం : పిట్టకథలు చెప్పకు. ఈ అడవికి నేనే రాజును. నన్ను మించిన రాజు ఎవరు? అసలు విషయం చెప్పు.

కుందేలు : చెబితే మీకూ ప్రమాదమేమో మృగరాజా!

సింహం : ఏయ్... నాకు ప్రమాదం తెప్పించగల మొనగాడెవడు ఈ అడవిలో? నీవు చెప్పితీరాలి.

కుందేలు : ఉన్నాడు మృగరాజా! కొత్తగా వచ్చాడేమో... మరో మృగరాజు ఎదురుపడ్డాడు. అతని బారినుండి తప్పించుకొని వచ్చేసరికి ఆలస్యమైంది.

సింహం : ఆహా!... కొత్తగా వచ్చాడా? మరో మృగరాజా?

కుందేలు : అవును మహాప్రభూ! ఇప్పుడీ అడవికి తానే రాజంటున్నాడు. ఈ అడవి జంతువులన్నీ ఇకనుండి తనకే ఆహారం కావాలంటున్నాడు.

సింహం : ఏమీ... నా అడవికి మరో రాజా? నా ఆహారానికి అడ్డు తగుల్తాడా? ఎక్కడున్నాడో చూపించగలవా?

కుందేలు : తప్పకుండా మృగరాజా! కానీ మీకు ప్రమాదమేమో!

SCERT, TELANGANA

సింహం : (ఆవేశంతో) నాకు ప్రమాదమేంటి...? నాకు పోటీగా మరో సింహం ఉండడానికి వీల్లేదు. దాని అంతు చూస్తాను. పద! పోదాం!

**(కుందేలు వెనుకే సింహం కోపంతో బయలుదేరుతుంది. ఒక పెద్ద బావి వద్దకు తీసుకొని వచ్చి లోనికి చూపిస్తూ)**

కుందేలు : ఇదే ప్రభూ... దాని నివాసం. ఎదురు పడ్డవాళ్లను చంపేస్తానంటుంది. జాగ్రత్త సుమా!

**(నీళ్లలోకి తొంగి చూసి, తన ప్రతిబింబం కనిపించడంతో భీకరంగా అరుస్తుంది.)**


సింహం : నిజమే చెప్పావు. బావిలో నాలాంటోడే మరొకడున్నాడు. ఎవడైనా సరే! ఈ అడవిలో నాకు ప్రత్యర్థి ఉండకూడదు. వాన్ని ఇప్పుడే చంపేస్తా చూడు...

**(అని భయంకరంగా గర్జిస్తూ బావిలో దూకుతుంది.)**

కుందేలు : శుభం! ఈ రోజుతో మా అడవి జంతువులకు ఈ అహంకారి పీడ విరుగుడైంది.

**(ఆనందంతో గంతులేస్తూ తోటి జంతువుల వద్దకు పరుగుతీస్తుంది.)**

**– *మూలం : పంచతంత్ర కథ***



SCERT, TELANGANA

## భాషాసామర్థ్యాల సాధన

## I విని, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం



**అ) ఇంట్లో మీ అమ్మానాన్నలు మీపైన కోపగించుకున్నప్పుడు మీరేం చేస్తారో చెప్పండి.**

**ఆ) ధ్వనిని గుర్తించి ద్విత్వాక్షర పదాలకు నిల్చోవడం, సంయుక్తాక్షర పదాలకు కూర్చోవడం చేయాలి.**

ఉదా : చెట్టు (నిల్చోవడం)

అరణ్యం (కూర్చోవడం)

i) పిట్ట

ii) కొత్తగా

iii) ఆలస్యం

iv) తప్పించుకొను

v) ప్రమాదం

vi) మహాప్రభో

## II ధారాళంగా చదువడం – అర్థం చేసుకోవడం



**అ) పాఠం చదువండి. కింది మాటలను ఎవరు ఎవరితో అన్నారో రాయండి.**

1) ఆహా!... కొత్తగా వచ్చాడా? మరో మృగరాజా?

______________________________

2) నేను సమయానికే బయలుదేరాను.

______________________________

3) ఇప్పుడీ అడవికి తానే రాజంటున్నాడు.

______________________________

SCERT, TELANGANA

4) వాన్ని ఇప్పుడే చంపేస్తా చూడు...

5) ఎదురు పడ్డవాళ్లని చంపేస్తానంటుంది.

**ఆ) పాఠం చదువండి. పాఠంలోని ఒత్తు అక్షరాలు ఉన్న పదాలను వెతకండి, వాటిని రాయండి.**

**ఇ) పాఠం చదువండి. పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు ఒక్క పదంలో జవాబును రాయండి.**

1) గుహలో కోపంగా ఎవరు ఉన్నారు?

2) సింహం దగ్గరికి ఎవరు వెళ్ళారు?

3) సింహాన్ని కుందేలు ఏమని సంబోధించింది?

4) కుందేలుతో సింహం ఎక్కడికి వెళ్ళింది?

5) ఆనందంతో కుందేలు ఎవరి వద్దకు వెళ్ళింది?

## III రాయడం



**అ) కింది ప్రశ్నలకు ఒకటి రెండు వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) కుందేలు సింహం వద్దకు ఎందుకు వచ్చింది?

2) సింహం కంటే కుందేలు తెలివైందేనా? ఎందుకో రాయండి.

3) సింహం బావిలో దూకడానికి కారణం ఏమిటో రాయండి.

4) ఈ సంభాషణను చిన్న కథగా రాయండి.

SCERT, TELANGANA

## IV సృజనాత్మకత

అ) ఈ మధ్య కోతులు ఇండ్ల మధ్యకు వస్తున్నాయి కదా! జనావాసాల్లోకి రాకూడదని కోరుతున్నట్లుగా కోతికి, మనిషికి మధ్య సంభాషణ రాయండి.

## V పదజాలం

అ) కింది పదాలను సొంతవాక్యాల్లో ప్రయోగించి రాయండి.

1) ఒప్పందం : ____________________

2) ప్రమాదం : ____________________

3) అహంకారి : ____________________

4) పిట్టకథలు : ____________________

ఆ) కింది పదంతో సంబంధం గల మరికొన్ని పదాలను రాయండి. వాటితో వాక్యాలను రాయండి.

అడవి → చెట్లు, ______, ______, ______, ______

ఉదా : అడవిలో చెట్లు పెరుగుతాయి.

1. ____________________

2. ____________________

3. ____________________

4. ____________________

ఇ) సింహం, కుందేలుకు మధ్య పోలికలు, భేదాలను కింది పట్టికలో రాయండి.

| | సింహం | కుందేలు |
|---|---|---|
| ఉదా : | కోపమెక్కువ | శాంతస్వభావం |
| | | |
| | | |
| | | |
| | | |

SCERT, TELANGANA

**ఈ) కింది ఉదాహరణ పదాన్ని అనుసరించి ఇచ్చిన అంత్యానుప్రాసలతో కొత్త పదాలను రాయండి.**

ఉదా : ఆహారం

1) ____________ హారం

2) ____________ హారం

3) ____________ హారం

4) ____________ హారం

## VI భాషను గురించి తెలుసుకుందాం



**అ) కింది వాక్యాలను చదవండి. గీత గీసిన పదాలు ఏమి తెలుపుతున్నాయి?**

1) రాము అన్నం తిన్నాడు.

2) సీత బడికి వెళ్లింది.

3) సనా పాట పాడింది.

పై వాక్యాలలో 'తిన్నాడు, వెళ్లింది, పాడింది' వంటి పదాలు పనిని గురించి తెలుపుతున్నాయి కదా! ఈ విధంగా పనిని గురించి తెలిపే పదాలను **'క్రియా పదాలు'** అంటారు.

కింది వాక్యాలలో క్రియా పదాలను గుర్తించి ఆ పదాల కింద గీత గీయండి.

1) మహమ్మద్ బజారుకు వెళ్లాడు.

2) శంకర్ పుస్తకం చదువుతున్నాడు.

3) డానియల్ క్రికెట్ ఆడుతున్నాడు.

**ఆ) కింది వాక్యాలను చదవండి. క్రియా పదాలలోని తేడాను గుర్తించండి.**

1) రాజు హైదరాబాద్ వెళ్లాడు.

2) ఇర్ఫాన్ డ్రాయింగ్ వేస్తున్నాడు.

3) రాణి రేపు బడికి వస్తుంది.

'వెళ్లాడు, వేస్తున్నాడు, వస్తుంది' ఈ క్రియా పదాల మధ్య తేడాను గమనించారా?

'వెళ్లాడు' ఈ పదం జరిగిపోయిన పనిని తెలుపుతుంది కదా! ఇట్లా జరిగిపోయిన పనిని గురించి తెలిపే క్రియా పదాలున్న వాక్యాలను **'భూతకాలపు వాక్యాలు'** అంటారు.

SCERT TELANGANA

'వేస్తున్నాడు' ఈ పదం ప్రస్తుతం జరుగుతున్న పనిని తెలుపుతుంది కదా! ఇట్లా జరుగుతున్న పనిని గురించి తెలిపే క్రియా పదాలున్న వాక్యాలను **'వర్తమాన కాలపు వాక్యాలు'** అంటారు.

'వస్తుంది' ఈ పదం రాబోయే కాలంలో జరుగబోయే పనిని తెలుపుతుంది కదా! ఇట్లా భవిష్యత్‌లో జరుగబోయే పనిని గురించి తెలిపే క్రియా పదాలున్న వాక్యాలను **'భవిష్యత్ కాలపు వాక్యాలు'** అంటారు.

**ఇ) కింది వాక్యాలను చదువండి. ఈ వాక్యాలు ఏ కాలంలో ఉన్నాయో రాయండి.**

1) గీత నోట్స్ రాస్తున్నది. ______________

2) కావ్య పాఠం చదివింది. ______________

3) వేద రేపు బెంగుళూర్ వెళ్తుంది. ______________

## ప్రాజెక్టు పని



అడవిలో ఉండే ఏవైనా '5' జంతువుల చిత్రపటాలను సేకరించండి. వాటిని చార్ట్‌పై అతికించండి. వాటి పేర్లతోపాటు ఆయా జంతువుల స్వభావాల గురించి ఒకటి రెండు వాక్యాలు రాయండి. వాటిని చదివి వినిపించండి.

## నేనివి చేయగలనా?

- 'సింహం-కుందేలు' సంభాషణను సొంతమాటల్లో చెప్పగలను. అవును / కాదు
- లేఖను చదివి సరైన జవాబులను రాయగలను. అవును / కాదు
- ఇచ్చిన పదాలతో సొంతవాక్యాలను రాయగలను. అవును / కాదు
- కోతికి, మనిషికి మధ్య సంభాషణ రాయగలను. అవును / కాదు
- సమాపక, అసమాపక క్రియలను వేరుచేసి పట్టికలో రాయగలను. అవును / కాదు

**సూక్తి**

**ఆవేశం కంటే ఆలోచన ప్రధానం.**

SCERT, TELANGANA



# 8. వరంగల్

## బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి



## కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి

1. పై బొమ్మలో ఏమి కనిపిస్తున్నది?
2. అది ఎక్కడ ఉంది?
3. వరంగల్‌లో ఉన్న మరికొన్ని పర్యాటక ప్రదేశాలు గురించి చెప్పండి.

## విద్యార్థులకు సూచనలు

- ఉపాధ్యాయుడు పాఠం చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.
- పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి తెలుసుకొండి.

SCERT TELANGANA

నాగర్‌కర్నూల్,
21-08-2022.

ప్రియమైన రామూ!

ఇక్కడ మేమంతా బాగున్నాం. మీరు బాగా ఉండాలని కోరుకుంటున్నాను. ఈ నెల రెండవ శనివారంనాడు మా అమ్మానాన్నలతో కలిసి వరంగల్ వెళ్లివచ్చాను. అక్కడ అనేక చారిత్రక ప్రదేశాలను చూశాను. ఎంతో ఆనందించాను. వాటిలో కొన్ని విశేషాలను నీకు తెలుపుతున్నాను.

వరంగల్‌ను 'ఓరుగల్లు' అని కూడ అంటారు. అక్కడి వేయిస్తంభాల గుడిని చూసి తీరాల్సిందే! ఆ గుడిలో 'రుద్రేశ్వరుడు' ప్రతిరోజు పూజలు అందుకుంటాడు. ఓరుగల్లును కాకతీయ రాజులు పాలించారు. వారి ఇంటి దేవత 'భద్రకాళి' అమ్మవారు. ఎఱ్ఱ భూపాలుడు అనే రాజు భద్రకాళికి చక్కని ఆలయం కట్టించాడని గుడివద్ద రాసి ఉంది. భద్రకాళి ఆలయం పక్కనే 'భద్రకాళి చెరువు' ఉంది. అది చాలా పెద్దది. ఆ గుడిలో దసరా నవరాత్రి ఉత్సవాలు గొప్పగా జరుగుతాయని పూజారి చెప్పాడు. ఓరుగల్లు కోట దగ్గర ఉన్న 'కాకతీయ కళాతోరణం' శిల్పకళకు పెట్టింది పేరు. దానిని చూడటానికి రెండు కండ్లు సరిపోవు అంటే నమ్ము.

వరంగల్‌కు 65 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామప్ప గుడిని కూడ చూశాను. ఆ ఆలయంలోని నాగిని, మదనికల వంటి శిల్పాల అందానికి నేను ఆశ్చర్యపోయాను. రామప్ప గుడికి యునెస్కో అనే అంతర్జాతీయ సంస్థ ప్రాచీన వారసత్వ హోదాను ఇచ్చింది. రామప్ప గుడి సమీపంలో రామప్ప చెరువు ఉంది. రామప్ప చెరువువల్ల వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిసింది. లక్నవరం, పాకాల వంటి పెద్ద పెద్ద చెరువులు వరంగల్‌కు దగ్గరలోనే ఉన్నాయని నాన్న చెప్పాడు. మళ్లీ వెళ్లినప్పుడు వాటిని కూడా తప్పకుండా చూస్తాను. ఈ ఉత్తరం చదువుతుంటే నీకు కూడ వరంగల్ చూడాలని అనిపిస్తుంది కదా! అందరినీ అడిగానని చెప్పగలవు.

ఇట్లు
నీ ప్రియ మిత్రుడు
మనోహర్.

చిరునామా :
ఎస్.రాము
తండ్రిపేరు : ఎస్.రంగయ్య,
ఇంటి నెంబర్ : 4-9, ఎస్.ఎస్.నగర్,
హయత్‌నగర్, హైదరాబాద్-500070.

SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I విని, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం



**అ) కింది ప్రశ్నలకు జవాబులను చెప్పండి.**

1) లేఖను ఎందుకు రాస్తారు?

2) ఇప్పటి ఆధునిక కాలంలో సమాచారాన్ని మనం ఎలా తెలుసుకుంటున్నాం?

3) ధ్వని గుర్తింపు కృత్యాలు

ఈ కింది పదాన్ని చూడండి.

'భద్రకాళి'

- పై పదంలో ఎన్ని అక్షరాలు ఉన్నాయి?
- పై పదంలో 1వ అక్షరం ఏది?
- పై పదంలో 2వ అక్షరం ఏది?
- పై పదంలో 3వ అక్షరం ఏది?
- పై పదంలో 4వ అక్షరం ఏది?
- 2వ అక్షరం ఎలా ఏర్పడింది? దానిలో ఏయే అక్షరాలు ఉన్నాయి?

రెండవ అక్షరంలో 'ద' అక్షరానికి 'ర' ఒత్తు ( ్ర ) వచ్చి చేరిందని గుర్తించారు కదా! ఇలా ఒక హల్లుకు మరొక హల్లు ఒత్తుగా చేరితే దానిని 'సంయుక్తాక్షరం' అంటారని మీకు తెలుసుకదా! ఇప్పుడు నేను కొన్ని పదాలు చెప్పుతా. వాటిలో సంయుక్తాక్షరం ఉంటే రెండుసార్లు చప్పట్లు కొట్టాలి. ద్విత్వాక్షరం ఉంటే ఒకసారి చప్పట్లు కొట్టాలి.

| | | | |
|---|---|---|---|
| ప్రదేశం | రామప్ప | లక్నవరం | నాన్న |
| తప్పు | వేయిస్తంభాలు | నవరాత్రి | కట్టడం |

SCERT TELANGANA

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం



**అ) పాఠం చదువండి. పాఠంలోని ద్విత్వ, సంయుక్తాక్షరాల పదాలను కింది పట్టికలో రాయండి.**

| ద్విత్వ పదాలు | సంయుక్త పదాలు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |

**ఆ) పాఠం ఆధారంగా సరైన వాక్యాలకు '✓' పెట్టండి. తప్పుగా ఉన్నవాటికి '✗' పెట్టండి.**

1) రాము లేఖ రాశాడు. (   )
2) మనోహర్ నాగర్ కర్నూల్‌లో ఉంటున్నాడు. (   )
3) వేయిస్తంభాల గుడిలో దసరా ఉత్సవాలు బాగా జరుగుతాయి. (   )
4) రామప్ప గుడికి యునెస్కో గుర్తింపు వచ్చింది. (   )
5) మనోహర్ పాకాల చెరువును చూశాడు. (   )

**ఇ) పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు ఒక పదంలో జవాబులు రాయండి.**

1) లేఖను ఎవరు రాశారు? ______________
2) లేఖను ఎవరికి రాశారు? ______________
3) లేఖను ఎక్కడి నుంచి రాశారు? ______________
4) లేఖను ఎన్నడు రాశారు? ______________
5) లేఖను దేని గురించి రాశారు? ______________

SCERT TELANGANA

## III రాయడం



**అ) కింది ప్రశ్నలకు ఒకటి రెండు వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) వరంగల్‌లో చూడదగిన ప్రదేశాలు ఏవి?
2) విహార యాత్రలకు ఎందుకు వెళ్లాలి?
3) విహార యాత్రలకు వెళ్లినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి?

## IV సృజనాత్మకత



**అ) మీరు చూసిన ఒక పర్యాటక ప్రదేశం గురించి తెలుపుతూ మిత్రునికి లేఖ రాయండి.**

## V పదజాలం



**అ) కింది పదాల వరుసలో సంబంధం లేని పదాన్ని గుర్తించండి. దాని కింద గీత గీయండి.**

1) తెలంగాణ, మహారాష్ట్ర, వరంగల్, తమిళనాడు
2) వేయిస్తంభాల గుడి, రామప్ప గుడి, బిర్లామందిర్, భద్రకాళి గుడి
3) రామప్ప చెరువు, అరేబియా సముద్రం, పాకాల చెరువు, లక్నవరం చెరువు
4) నాన్న, అమ్మ, అక్క, మిత్రుడు

**ఆ) కింది పదాలను చదువండి. వాటిని వరుస క్రమంలో రాయండి.**

1) వరిపంట, బియ్యం, వడ్లు, అన్నం

______________________________

2) కాలువ, పంట, చెరువు, వాన

______________________________

3) పెరుగు, వెన్న, పాలు, నెయ్యి

______________________________

4) పూలు, తోట, దేవుడు, దండ

______________________________

5) తేయాకు, చక్కెర, పాలు, నీరు, తేనీరు

______________________________

**ఇ) పదాల వేట**

సూచనల ఆధారంగా 5, 7, 8 పాఠాలలోని పదాలను వెతికి రాయండి.

1) ఇది రెండక్షరాల పదం. ఈ పదానికి రెండు అర్థాలు ఉన్నాయి. ఒక దానితో నమలవచ్చు. ఇంకొక దానిని తినవచ్చు. (5వ పాఠం – 2వ పేరా) ______________

SCERT TELANGANA

2) ఇది మూడక్షరాల పదం. దీనిలో మొదటి అక్షరాన్ని తీసివేస్తే దేవుడికి అలంకరణ అవుతుంది. (7వ పాఠం - కుందేలు సంభాషణ) ________

3) ఇది నాలుగు అక్షరాల పదం. మొదటి రెండు అక్షరాలు ఒక గ్రహాన్ని సూచిస్తాయి. ఒకటి, నాలుగు అక్షరాలను కలిపితే 'బాణం' అనే అర్థం వస్తుంది. (8వ పాఠం - 1వ పేరా) ________

4) ఇది మూడు అక్షరాల పదం. దీనిలో రెండవ అక్షరాన్ని తీసేస్తే చెట్టుకు సంబంధించిన పదం వస్తుంది. (4వ పాఠం - రెండవ పేరా) ________

5) ఇది ఐదు అక్షరాల పదం. (5వ పాఠం - 1వ పేరా) ________

## VI భాషను గురించి తెలుసుకుందాం



**అ) క్రియ అంటే తెలుసుకున్నారు కదా! కింది వాక్యాల్లోని క్రియాభేదాల్ని గుర్తించండి.**

1) గీత బజారుకు వెళ్లి, బట్టలు కొన్నది.

2) రఘు చెట్టు ఎక్కి, పండ్లు తెంపాడు.

3) జానకి సంగీతం నేర్చుకొని, పాట పాడింది.

4) నెమలి పింఛం విప్పి, నాట్యం చేసింది.

పై వాక్యాల్లో రెండు రకాల క్రియలు కనిపిస్తున్నాయి కదా! అందులో వెళ్లి, ఎక్కి, నేర్చుకొని, విప్పి అనేవి ఒకరకమైనవి. అట్లే 'కొన్నది, తెంపాడు, పాడింది, చేసింది' అనేవి మరోరకం. మొదటి రకం క్రియలు పనిని పూర్తికానట్లు తెలియజేస్తున్నవి. అట్లే రెండో రకం క్రియలు పని పూర్తయినట్లు తెలుపుతున్నవి.

ఇట్లా పని పూర్తి కానట్లు తెలిపే క్రియల్ని 'అసమాపక క్రియలు' అని, పని పూర్తయినట్లు తెలిపే క్రియల్ని 'సమాపక క్రియలు' అని అంటారు.

**ఆ) కింది వాక్యాల్లో సమాపక, అసమాపక క్రియల్ని వేరుచేసి పట్టికలో రాయండి.**

1) శివాజీ శత్రు సైన్యాన్ని ఎదిరించి పోరాడి, గెలిచాడు.

2) చిలుక జామపండును కొరికి చూసి, తిన్నది.

SCERT TELANGANA

3) కుక్క వాసనను పసిగట్టి, దొంగల్ని పట్టుకుంది.

4) హనుమంతుడు శరీరాన్ని పెంచి, సముద్రం మీద ఎగిరాడు.

5) పసిబిడ్డ ఏడుస్తూ, పాలు తాగుతున్నాడు.

| క్ర.సం. | సమాపక క్రియ | అసమాపక క్రియ |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

## ప్రాజెక్టు పని



ఈ పాఠంలో వరంగల్‌లోని దర్శనీయ స్థలాల గురించి తెలుసుకున్నారు కదా! అలాగే తెలంగాణలోని ఏవైనా 5 జిల్లాలలోని దర్శనీయ స్థలాల వివరాలను తెలుసుకోండి. వాటిని చార్ట్‌పై రాసి ప్రదర్శించండి.

## నేనివి చేయగలనా?

- వరంగల్ పాఠంలోని పర్యాటక ప్రదేశాల గురించి సొంతమాటల్లో చెప్పగలను. అవును / కాదు
- పాఠం ఆధారంగా వాక్యాలను తప్పు, ఒప్పులుగా గుర్తించగలను. అవును / కాదు
- పదాల వరుసను చదివి సంబంధంలేని పదాన్ని గుర్తించగలను. అవును / కాదు
- ఇచ్చిన ఆధారాలను చదివి పాఠాలలోని పదాలను వెతికి రాయగలను. అవును / కాదు
- దర్శనీయ స్థలాల వివరాలు తెలుసుకొని చార్ట్‌పై రాసి ప్రదర్శించగలను. అవును / కాదు

**సూక్తి**

**విహార యాత్రల వలన మానసిక ఆనందంతో పాటు విజ్ఞానం కలుగుతుంది.**

SCERT, TELANGANA



# 9. సెల్‌ఫోన్

## బొమ్మను చూడండి – ఆలోచించి చెప్పండి



SCERT TELANGANA

## కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి

1. పై బొమ్మలో పిల్లలు ఏం చేస్తున్నారు?
2. బయట డోరు వద్ద నిల్చున్న వ్యక్తి ఏం చేస్తున్నాడు?
3. కాలింగ్ బెల్ మ్రోగినా పిల్లలు వినిపించుకోకపోవడానికి కారణం ఏమిటి?

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మను చూడండి. మాట్లాడండి.
- ఉపాధ్యాయుడు పాఠం చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.
- పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి తెలుసుకొండి.

**(తాతయ్య టీవీ చూస్తుంటే చేతన దగ్గరకొస్తుంది.)**

చేతన : తాతయ్యా! అన్నయ్య సెల్‌ఫోన్ చూస్తున్నాడు. ఒకసారి నాకు ఇప్పించరా...?

తాత : అదుగో చూడమ్మా! సెల్‌ఫోన్ వల్ల ఎట్లాంటి సమస్య ఏర్పడిందో చూపిస్తున్నారు టీవీలో.

చేతన : (టీవీ వైపు చూస్తూ) అదేంటి తాతయ్యా... ఆ పిల్లాడు అట్లా ఇంట్లోని వస్తువులన్నీ పగలగొడుతున్నాడు?

తాత : అదేమరి...! సెల్‌ఫోన్ వల్ల కలిగే అనర్థాలు ఎంత తీవ్రంగా ఉంటున్నాయో చూపిస్తున్నారు.

రాహుల్ : (సమీపిస్తూ) సెల్‌ఫోన్ వల్ల అనర్థాలు కూడా ఉంటాయా తాతయ్యా!

తాత : ఎందుకుండవు? ఏదైనా వ్యసనంగా మారితే అనర్థాలే ఉంటాయి మరి.

చేతన : తాతయ్యా! మద్యపానం, సిగరెట్ తాగడం వంటివి వ్యసనాలని మా టీచర్ చెప్పింది. సెల్‌ఫోన్ కూడా వ్యసనమని మీరు చెబుతున్నారు.

తాత : అవునమ్మా, చూస్తున్నావుగా టీవీలో. ఆ పిల్లాడు సెల్‌ఫోన్ వ్యసనానికి బానిసయ్యాడు. తల్లి ఒకరోజు ఫోన్ అందుబాటులో ఉంచలేదని రెచ్చిపోయి ఇల్లంతా విధ్వంసం చేశాడు చూశారా?



SCERT TELANGANA

రాహుల్ : అంటే సెల్‌ఫోన్ వ్యసనంగా మారిందన్నమాట.

తాత : బాగా చెప్పావు రాహుల్. ఏ వస్తువైనా అవసరానికి మించి వాడితే అది వ్యసనమై కూర్చుంటుందని తెలుసుకోండి.

చేతన : మరి తాతయ్యా! కరోనా కాలంలో పాఠాలన్నీ సెల్ ఫోన్లలో చూడాలని మా టీచర్లు చెప్పారు గదా!

తాత : అవునమ్మా! అప్పటి అవసరానికి అట్లా చెప్పారు. వీడియో పాఠాలు చూడమంటే వాటికి బదులు అవసరం లేనివన్నీ చూడ్డానికి అలవాటుపడి చాలా మంది చెడిపోతున్నారమ్మా!

రాహుల్ : అసలు సెల్‌ఫోన్ వల్ల నష్టాలేముంటాయి తాతయ్యా?

తాత : మొన్నీ మధ్య మీ మామయ్య ఇంటికెళ్లి రెండు గంటలకే తిరిగొచ్చావు ఎందుకు?

రాహుల్ : ఉన్నంతసేపూ వాళ్లు ఎవరి సెల్‌ఫోన్‌లో వాళ్లు మునిగిపోయారు తాతయ్యా! ఉండి ఏంచేసేదీ? అందుకే వచ్చేశాను!

తాత : అదే మరి! సెల్‌ఫోన్ మానవ సంబంధాల్ని చెడగొడుతుందని తెలుసుకున్నావుగా! అట్లే నిరంతరం సెల్‌ఫోన్ చూడడానికి అలవాటు పడిపోతే అది అందనప్పుడు ఇప్పుడు టీవీలో చూసినట్లు ఉన్మాదులుగా కూడా మారుతారు. ఇంకా అదేపనిగా ఫోన్లో దృష్టి పెడితే మానసిక సమస్యలతో పాటు కంటి సమస్యలు కూడా వస్తున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు.

చేతన : అబ్బో... నిజమా తాతయ్యా!

తాత : అవునమ్మా! అంతేకాదు. ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న విషయాలను కూడా గుడ్డిగా నమ్మి తప్పుడు దారిలో పోతున్నవారు కూడా ఉన్నారు. ఇంకా ఇంటర్నెట్ సౌకర్యం పెరగడంవల్ల చూడకూడనివన్నీ చూసి చిన్న వయసులోనే చెడుదార్లు పడుతున్నారు. ఇది సమాజానికి మరింత ప్రమాదకరం.

రాహుల్ : మరైతే మనం సెల్‌ఫోన్ వాడొద్దంటారా తాతయ్యా?

తాత : వాడకూడదని కాదు. మనకు దానితో ఎంత అవసరమో అంతమేరకే వాడుకోవాలి. అప్పుడు సెల్‌ఫోన్ మనకు గొప్ప సౌకర్యవంతమైన వస్తువవుతుంది. అలా కాకుండా దానికి అలవాటుపడి వ్యసనంగా మారితేనే సమస్యలు వస్తవి.

ఇద్దరు : నిజమే! తాతయ్యా! ఇక నుండి మేము కూడా అవసరమైనప్పుడే వాడుతాం. వీలైనంత మేరకు సెల్‌ఫోన్ వాడడం తగ్గించుకుంటాం!



SCERT, TELANGANA

## భాషాసామర్థ్యాల సాధన

## I విని, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం



**అ) తరగతిలోని విద్యార్థులంతా రెండు జట్లుగా విడిపోయి సెల్‌ఫోన్ వల్ల కలిగే లాభనష్టాల గురించి చర్చించండి.**

**ఆ) ధ్వని గుర్తింపు కృత్యాలు.**

1) మన పాఠం పేరు సెల్‌ఫోన్ కదా! దీనిలో 1, 2, 3, 4వ అక్షరాలు ఏమిటో చెప్పండి.

1వ అక్షరం ________

2వ అక్షరం ________

3వ అక్షరం ________

4వ అక్షరం ________

2) సెల్‌ఫోన్‌లో 1వ అక్షరాన్ని ఎలా పలుకుతాం?

3) సెల్‌ఫోన్‌లో 2వ అక్షరాన్ని ఎలా పలుకుతాం?

4) సెల్‌ఫోన్‌లో 3వ అక్షరాన్ని ఎలా పలుకుతాం?

5) సెల్‌ఫోన్‌లో 4వ అక్షరాన్ని ఎలా పలుకుతాం?

6) ఈ కింది పదాలు పలుకండి. వాటి ధ్వనుల మధ్య భేదాలు గుర్తించండి. ఇటువంటి పదాలు ఇంకా కొన్ని చెప్పండి.

క – క్

న – న్

ల – ల్

శ – శ్

7) సెల్‌ఫోన్ వంటి పొల్లు, హల్లులతో కూడిన పదాలు నేను కొన్ని చెప్తాను. పొల్లు ( ‍్ గుర్తు కల్గిన పదాలు) వచ్చినప్పుడు లేచి నిల్చోవాలి. మిగతా పదాలు వచ్చినప్పుడు కూర్చోవాలి.

శంకర్ – రాముడు

పెన్ – సీత

రంజాన్ – కల్పా

SCERT TELANGANA

క్రిస్మస్ – మేరీ

పర్షియన్ – పార్సీ

అరబ్ – అరబ్బీ

## II ధారాళంగా చదువడం – అర్థం చేసుకోవడం



### అ) కింది పట్టికను చదువండి.

**సెల్‌ఫోన్ వల్ల కలిగే లాభాలు – నష్టాలు :**

| లాభాలు | నష్టాలు |
|---|---|
| ♦ సమాచారం తెలుసుకోవడం చాలా సులువు. | ♦ నిరంతరం సెల్‌ఫోన్ వాడడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. |
| ♦ ప్రపంచంలోని విషయాలను క్షణాల మీద తెలుసుకోవచ్చు. | (దీని ద్వారా విడుదలయ్యే రేడియేషన్ డి.ఎన్.ఏ. పై ప్రభావం చూపిస్తుంది.) |
| ♦ సమయం ఆదా అవుతుంది. | ♦ మానవ సంబంధాలు నశిస్తాయి. |
| ♦ ఇంటర్నెట్ పాఠాలు వినవచ్చు. | ♦ ఒంటరిగా బతుకుతారు. |
| ♦ అదనంగా ఎంతో విజ్ఞానాన్ని సేకరించవచ్చు. | ♦ మానసిక సమస్యలు వస్తాయి. |
| | ♦ ఆలోచనాశక్తి నశిస్తుంది. |

పట్టికను చదివారు కదా! ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) సెల్‌ఫోన్ వల్ల ఏమి తెలుసుకోవడం సులువు అవుతుంది?

2) నిరంతరం సెల్‌ఫోన్ వాడడంవల్ల ఏ సమస్యలు వస్తాయి?

3) ఏమి నశిస్తాయి?

4) 'సెల్‌ఫోన్' వల్ల కలిగే ఏవైనా రెండు లాభాలు తెలుపండి.

### ఆ) కింది వాక్యాలను చదువండి. ఇచ్చిన సూచనల ప్రకారం కృత్యాలను నిర్వహించండి.

1) మీ పాఠంలో ్ (పొల్లు) గుర్తుగల పదాలు ఎక్కడ ఉన్నాయో వెతికి చదువండి. వాటిని రాయండి.

2) ఆకాశ్, ఈశ్వర్, బరాబర్, పూనమ్, క్రిస్మస్, ధనుష్ పదాలలోని ్ (పొల్లు) అక్షరం కింద గీత గీయండి.

SCERT, TELANGANA

3) మీ తరగతిలో ' ్ ' (పొల్లు) తో వచ్చే పిల్లల పేర్లు నల్లబల్లపై రాసి వాటిని చదువండి.

4) ఇబ్రహీమ్, ఇర్షాద్, డేవిడ్, జాన్, శ్రీనివాస్, శ్రీకర్ పదాలలో ' ్ ' గుర్తు గల అక్షరానికి '◯' సున్నా చుట్టండి.

## ఇ) కింది బొమ్మల పేర్లను రాయండి. వాటిని చదువండి.

1) 

సె ____ ____ ఫో ____ ____

2) 

కు ____ ____ ____

3) 

టే ____ ____ ____

4) 

స్కూ ____ ____ ____

## ఈ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల తేడాను గమనిస్తూ చదువండి.

| | |
|---|---|
| రసూల - రసూల్ | విశాల - విశాల్ |
| సంగీత - సంగీత్ | చరణ - చరణ్ |
| తరుణ- తరుణ్ | వరుణ - వరుణ్ |
| చేతన - చేతన్ | నూతన - నూతన్ |

## ఉ) కింది వాక్యాలను ధారాళంగా చదువండి. ' ్ ' ఉన్న పదాల కింద గీత గీయండి.

1) రవి సెల్‌ఫోన్‌లో మాట్లాడుతున్నాడు.

2) రాము చరణ్‌తో కలిసి మార్కెట్‌కు వెళ్లాడు.

3) జాన్ అబ్రహమ్‌తో ఆడుకుంటున్నాడు.

4) రంజాన్ పండుగకు రోహన్ ఖీర్ తినిపించాడు.

SCERT, TELANGANA

**ఈ) కింది పదాలను చూడండి. తారుమారైన అక్షరాలను సరిచేసి చదువండి, రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1) ల్రాహు | __________ | 4) రెంట్క | __________ |
| 2) టీర్చ | __________ | 5) మస్క్రిస్ | __________ |
| 3) ర్నెట్ఇంట | __________ | 6) క్రీబద్ | __________ |

## III రాయడం



**అ) కింది ప్రశ్నలకు 3, 4 వాక్యాలలో జవాబులు రాయండి.**

1) ఏ వస్తువైనా అవసరానికి మించి వాడితే వ్యసనంగా మారుతుందని తాత అనడానికి గల కారణమేమిటి?

2) ఇంటర్నెట్ సౌకర్యం పెరగడం సమాజానికి మరింత ప్రమాదకరంగా తయారైందని తాత ఎందుకన్నాడు?

**ఆ) ఈ కింది ప్రశ్నకు 8 వాక్యాలలో జవాబు రాయండి.**

1) సెల్‌ఫోన్ వాడడం వలన జరిగే నష్టాలు రాయండి.

## IV సృజనాత్మకత



**అ) 'సెల్‌ఫోన్' ను అతిగా వాడవద్దు అని సందదేశం వచ్చేలా 'పోస్టర్'ను తయారుచేసి ప్రదర్శించండి.**

## V పదజాలం



**అ) తెలుగులో బంధుత్వాలను తెలిపే కొన్ని పదాలను రాయండి.**

ఉదా : తాతయ్య, అమ్మమ్మ

| | | |
|---|---|---|
| 1. __________ | 2. __________ | 3. __________ |
| 4. __________ | 5. __________ | 6. __________ |

SCERT, TELANGANA

**ఆ) కింది పదాలతో సొంత వాక్యాలను రాయండి.**

**ఉదా :** వ్యసనం : చెడు అలవాటు

సెల్‌ఫోన్ మితిమీరి వాడితే వ్యసనంగా మారుతుంది.

1) అనర్థం : ______________________

2) సెల్‌ఫోన్ : ______________________

3) అవసరం : ______________________

4) అలవాటు : ______________________

**ఇ) కింద ఇచ్చిన పదాల ద్వారా వాక్యాలను అర్థవంతంగా పూరించండి.**

( రమ, మనుమడు, సంత, వ్యసనాల )

1) చెడు ____________ కు దూరంగా ఉండాలి.

2) తాత, ____________ కలిసి బంధువుల ఇంటికి వెళ్లారు.

3) 'రాహుల్‌ను ____________ వ్యసనమంటే ఏమిటి?' అని అడిగింది.

4) కూరగాయల కోసం ____________ కు వెళ్ళారు.

**ఈ) కింది వాక్యాలలో గీత గీసిన పదాల స్థానంలో అదే అర్థాన్నిచ్చే మరో పదాన్ని చేర్చి వాక్యాన్ని తిరిగి రాయండి.**

**ఉదా :** ఎప్పుడు టీవీ చూస్తూ ఉంటే <u>అనర్థం</u> కలుగుతుంది.

ఎప్పుడు టీవీ చూస్తూ ఉంటే <u>కీడు</u> కలుగుతుంది.

1) మన <u>ఇంటి</u>ని శుభ్రంగా ఉంచుకోవాలి. ____________

2) <u>నిరంతరం</u> అదే పనిగా సెల్‌ఫోన్ చూడడం మంచిది కాదు. ____________

3) చెడు <u>వ్యసనాలకు</u> బానిస కావద్దు. ____________

SCERT, TELANGANA

## VI భాషను గురించి తెలుసుకుందాం



**అ) కింది వాక్యాలను చదువండి. వీటిలోనిక్రియా పదాల కింద గీత గీయండి.**

1) సాత్విక కాలేజికి వెళ్లి, చదువుకున్నది.

2) తాత, చేతనతో వ్యసనాల గురించి మాట్లాడి, వచ్చాడు.

3) ఇర్షాద్ బడికి వచ్చి, పాఠం విన్నాడు.

4) రాణి టి.వి. చూస్తూ, పాలుతాగుతున్నది.

**ఆ) కింది వాక్యాలను చదువండి.**

1) సింధు దుకాణానికి వెళ్ళి, సామగ్రిని కొన్నది.

2) సింధు దుకాణానికి వెళ్ళింది. సింధు సామగ్రిని కొన్నది.

ఏమి గమనించారు? మొదటి వాక్యం రెండు వాక్యాలుగా మారినవి కదా! అలాగే కింద మరికొన్ని వాక్యాలు ఉన్నాయి. వాటిని కూడా రెండు వాక్యాలుగా విడదీసి రాయండి.

1) హరి బడికి వెళ్ళి, కథల పుస్తకం చదవాడు.

______________________________

2) రజని మామిడి చెట్టు ఎక్కి, కాయలు కోసంది.

______________________________

3) బషీరా గ్రంథాలయానికి వెళ్ళి, పుస్తకం తెచ్చుకున్నది.

______________________________

4) రామయ్య పొలానికి వెళ్ళి, పంటకు నీరు పెట్టాడు.

______________________________

5) గోపి, సలీం గ్రౌండుకు వెళ్ళి, ఆటలు ఆడుకున్నారు.

______________________________

SCERT, TELANGANA

## ఇ) కింది వాక్యాలను కలిపి ఒకే వాక్యంగా రాయండి.

1) రాజు బడికి వెళ్ళాడు. రాజు కథల పుస్తకం చదివాడు.

_______________

2) నీలిమ బాగా చదివింది. నీలిమ మంచి మార్కులు తెచ్చుకున్నది.

_______________

3) రవి దవాఖానాకు వెళ్ళాడు. రవి రోగులకు పాలు, పండ్లు ఇచ్చాడు.

_______________

### ప్రాజెక్టు పని



టెలివిజన్ వల్ల కలిగే లాభనష్టాల గురించి వచ్చిన మీ మిత్రులతో చర్చించండి. వాటిని చార్టుపై రాయండి. తరగతి గదిలో ప్రదర్శించండి. చదివి వినిపించండి.

### నేనివి చేయగలనా?


- సెల్‌ఫోన్ వల్ల కలిగే లాభనష్టాల పట్టిక ఆధారంగా జవాబులు రాయగలను. — అవును / కాదు
- ప్రశ్నలకు జవాబులను సొంత మాటలతో జవాబు రాయగలను. — అవును / కాదు
- ఇచ్చిన పదాలతో సొంతవాక్యాలు రాయగలను. — అవును / కాదు
- పోస్టరు తయారుచేయగలను. క్రియా పదాల ఆధారంగా వాక్యాలను వేరుచేసి రాయగలను. — అవును / కాదు

**సూక్తి**

మిమ్మల్ని శారీరకంగా, మేధోపరంగా, ఆధ్యాత్మికంగా బలహీనపరచే దేన్నైనా విషముతో సమానంగా భావించి తిరస్కరించండి.


– స్వామి వివేకానంద

SCERT, TELANGANA



# 10. నీతి పద్యాలు

## బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి




SCERT, TELANGANA

## కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి ?


1. పై బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?
2. ఉపాధ్యాయుడు ఏమి చెబుతుండవచ్చు?
3. నల్లబల్లపై రాసి ఉన్న దానిని ఏమంటారు?
4. పిల్లలకు ఎలాంటి మాటలు చెప్పాలి?

## విద్యార్థులకు సూచనలు

- మీ ఉపాధ్యాయులు పద్యాలను చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి. మీరు కూడా చదువండి.
- పాఠంలోని పద్యాల బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి.
- పద్యాలు చదువండి. అర్థం కాని పదాల కింద గీతలు గీయండి.
- వాటి అర్థాల గురించి మీ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి.

✿ బలవంతుడ నాకేమని
పలువురతో నిగ్రహించి పలుకుట మేలా?
బలవంతమైన సర్పము
చలిచీమల చేతజిక్కి చావదె సుమతీ! 1

**– బద్దెన**





✿ తన కోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ
తన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ! 2

**– బద్దెన**



✿ అనగననగ రాగమతిశయిల్లుచునుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ! 3

**– వేమన**



✿ ఉప్పులేని కూర యొప్పదు రుచులకు
పప్పులేని తిండి ఫలము లేదు
అప్పులేని వాడె నధిక సంపన్నుండు
విశ్వదాభిరామ వినురవేమ! 4

**– వేమన**

✿ కష్టపెట్టబోకు కన్నతల్లి మనసు
నష్టపెట్టబోకు నాన్న పనులు
తల్లిదండ్రులన్న దైవ సన్నిభులురా!
లలిత సుగుణజాల! తెలుగుబాల! 5

– జంధ్యాల పాపయ్య శాస్త్రి





✿ పరుల కొరకె నదులు ప్రవహించు, గోవులు
పాలనిచ్చు, చెట్లు పూలు పూచు,
పరహితమ్ము కంటె పరమార్థమున్నదా?
లలిత సుగుణ జాల! తెలుగుబాల! 6

– జంధ్యాల పాపయ్య శాస్త్రి

## తాత్పర్యములు

1. ఓ సుమతీ! నేను బలవంతుడనని పదిమందిలో గొప్పలు పలుకటం మేలైనది కాదు. ఎందుకంటే పాము బలమైన చలి చీమలకు చిక్కితే చచ్చిపోతుంది కదా!
2. ఓ సుమతీ! కోపము తెచ్చుకున్న వారికి ఆ కోపమే వారికి శత్రువుగా మారుతుంది. శాంతంగా ఉన్నవారికి ఆ శాంతమే రక్ష అవుతుంది. వారి దయనే చుట్టమౌతుంది. సంతోషమే స్వర్గమౌతుంది. అనవసరంగా దుఃఖపడేవారికి వారి ఏడుపే నరకమౌతుంది.
3. ఓ వేమా! రాగాన్ని పదే పదే పలుకగా సరైన రాగం వస్తుంది. వేప పండ్లను తింటూ తింటూ ఉండగా అవి తీయగా అనిపిస్తాయి. అలాగే మనం ఈ భూమిపై చేయవలసిన పనులను సరైన విధంగా సాధన చేస్తే తప్పనిసరిగా సమకూరుతాయి.
4. ఓ వేమా! ఉప్పు లేకుండా కూర రుచించదు. పప్పు లేకుండా తింటే అది సరైన పోషకాన్ని ఇవ్వదు. అప్పులేని వాడే గొప్ప సంపన్నుడు.
5. చక్కని గుణములు కల ఓ తెలుగు బాలా! కన్న తల్లి మనసును ఎప్పుడూ కష్టపెట్టకు. నాన్న పనులకు నష్టము కలిగించకు. తల్లిదండ్రులు అనగా దైవస్వరూపులని తెలుసుకో!
6. ఇతరుల కొరకే నదులు ప్రవహిస్తాయి. గోవులు ఇతరుల కొరకే పాలనిస్తాయి. అట్లే చెట్లు కూడ ఇతరుల కొరకే పూలను పూస్తాయి. కాబట్టి ఓ చక్కని గుణములు కలిగిన తెలుగుబాల! ఇతరులకు మేలు చేయుటకంటే మరొకటి లోకములో ఏది లేదనీ తెలుసుకో!

SCERT, TELANGANA

## భాషాసామర్థ్యాల సాధన

## I వివి, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం



**అ) కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి.**

1) పాఠంలోని పద్యాలను కంఠస్థం చేయండి. చదివి వినిపించండి.

2) వీటిని ఎందుకు నేర్చుకోవాలో చెప్పండి.

**ఆ) కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి.**

1) కింది పదాలలోని గీత గీసిన అక్షరాలు ఏయే అక్షరాలు ఏ గుణింతం కలిస్తే ఏర్పడినాయో చెప్పండి. వాటి ధ్వని తీరును గుర్తించండి. పలుకండి.

i) తథ్యము

ii) కష్టనష్టాలు

iii) లలిత తల్లి

iv) సాధన – సమకూరు

v) ఇచ్చు – పూచు

2) కింది పదాలను చదివి వాటి కింద ఉన్న ప్రశ్నలకు జవాబులు చెప్పండి.

| 1. శత్రువు | 2. స్వర్గము | 3. నిగ్రహించి |
|---|---|---|
| ♦ పై పదములోని మొదటి అక్షరమేది? | ♦ పై పదములోని మొదటి అక్షరమేది? | ♦ పై పదములోని మొదటి అక్షరమేది? |
| ♦ పై పదంలోని రెండవ అక్షరమేది? | ♦ పై పదంలోని రెండవ అక్షరమేది? | ♦ పై పదంలోని రెండవ అక్షరమేది? |
| ♦ పై పదంలోని మూడవ అక్షరమేది? | ♦ పై పదంలోని మూడవ అక్షరమేది? | ♦ పై పదంలోని మూడవ అక్షరమేది? |
| ♦ ' త్, ర్, ఉ ' లతో ఏర్పడిన అక్షరమేది? | ♦ ' ర్, గ్, అ ' లతో ఏర్పడిన అక్షరమేది? | ♦ ' చి ' అనేది ఎన్నవ అక్షరం? |

SCERT TELANGANA

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం



**అ) కింది వాక్యాలను చదువండి. వాటి కింద ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

రోజూ పొద్దున లేవాలి.

కాలకృత్యాలు ముగించాలి.

శుభ్రంగా స్నానం చేయాలి.

ఉతికిన బట్టలు తొడుగాలి.

దైవ ప్రార్థన చేయాలి.

చక్కని ఆహారం తినాలి.

సమయానికి బడికి పోవాలి.

గురువుల మాటలు వినాలి.

**ప్రశ్నలు :** 1) వేటిని ధరించాలి? ______________

2) ఎప్పుడు మేల్కోవాలి? ______________

3) బడికి ఎప్పుడు చేరుకోవాలి? ______________

4) ఎవరి మాటలను వినాలి? ______________

5) దైవప్రార్థన తర్వాత ఏం చేయాలి? ______________

**ఆ) కింది పట్టికను పూరించండి.**

| క్ర.సం. | పద్య సంఖ్య | ద్విత్వాక్షరాలు | సంయుక్తాక్షరాలు | సంశ్లేషాక్షరాలు |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |

SCERT, TELANGANA

ఇ) కింది పద్యపాదాలు తారుమారైనవి. వాటిని వరుసక్రమంలో రాయండి.

తినగ తినగ వేము తియ్యనుండు

విశ్వదాభిరామ వినురవేమ

సాధనమున పనులు సమకూరు ధరలోన

అనగననగ రాగ మతిశయిల్లుచునుండు

______________________________

______________________________

______________________________

______________________________

ఈ) కింది వాక్యాలకు చెందిన పద్యపాదాలను రాయండి.

1) ఆవులు పాలు ఇస్తాయి, చెట్లు పూలు ఇస్తాయి.

______________________________

2) తల్లిదండ్రులు దైవంతో సమానం.

______________________________

3) సరైన ప్రయత్నంతో దేనినైనా సాధించవచ్చు.

______________________________

4) అప్పులేకుండా ఉన్నవారే నిజమైన ధనవంతులు.

______________________________

## III రాయడం



అ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) దైవ సన్నిభులనగా ఎవరెవరు?

2) పరహితము అంటే ఏమిటి?

3) 'సాధన' ఎందుకు చేయాలి?

4) తన కోపమె... పద్యం తాత్పర్యాన్ని సొంతమాటల్లో రాయండి.

SCERT, TELANGANA

## IV సృజనాత్మకత



**అ) కింది ప్రశ్నకు జవాబును రాయండి.**

1) పాఠంలోని నీతి పద్యాలను నేర్చుకున్నారు కదా! వీటిని నేర్చుకోవడం వల్ల కలిగే మేలు గురించి మీ మిత్రుడికి / మిత్రురాలికి లేఖను రాయండి.

## V పదజాలం



**అ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలను రాయండి.**

1) శాంతం : ______________________

2) సాధన : ______________________

3) పలువురు : ______________________

4) హితము : ______________________

**ఆ) కింది వాక్యాల్లోని గీత గీసిన పదాలకు అర్థాలను రాయండి.**

1) ఎప్పుడూ <u>పరులకు</u> మేలు చేస్తుండాలి. పరులు = __________

2) మనిషికి <u>ధరలో</u> సాధ్యం కానిదేదీలేదు. ధర = __________

3) మంచి గుణములతో మంచి వాడగుట <u>తథ్యము</u>. తథ్యము = __________

## VI భాషను గురించి తెలుసుకుందాం



**విభక్తుల పరిచయం :**

**అ) కింది వాక్యాలను చదువండి. గీత గీసిన అక్షరాలను, పదాలను గుర్తించండి.**

(1) పాలు, సేమ్యా<u>తో</u> పాయసం చేస్తారు.

(2) జయ <u>కోసం</u> రామన్న బొమ్మలు తెచ్చాడు.

(3) శివ <u>గురించి</u> వాళ్ళ అమ్మ బడికి వెళ్ళింది.

SCERT, TELANGANA

(4) సుస్మితకు ప్రజ్ఞ చాక్లెటు ఇచ్చింది.

(5) హనుమంతుడు రాముని యొక్క దూతగా లంకకు వెళ్ళాడు.

పై వాక్యాలలో గీత గీసిన అక్షరాలను, పదాలను గమనించారు కదా! ఇవి లేకుంటే వాక్యాలు పూర్తి అర్థాన్ని ఇవ్వడం లేదు కదా! అంటే ఇవి వాక్యంలో పదాల మధ్య సంబంధాన్ని ఏర్పరుస్తున్నాయి. ఇలాంటి అక్షరాలను, పదాలను **'విభక్తి ప్రత్యయాలు'** అంటారు.

**ఆ) కింది వాక్యాలు చదువండి. విభక్తి ప్రత్యయాల కింద గీత గీయండి.**

(1) నిఖిల్ వాళ్ళ పెద్దమ్మతో ఊరికి పోయాడు.

(2) కోడి పుంజు తొలికూతతో మేల్కొంటారు.

(3) మహిళలను పేరంటానికి పిలిచి తాంబూలాలు ఇస్తారు.

(4) ముగ్గులలో గొబ్బిళ్ళు పెడుతారు.

## ప్రాజెక్టు పని



మీరిప్పటి వరకు చదువని ఏవైనా రెండు శతక పద్యాలను సేకరించి రాయండి. కవుల పేర్లు, శతకాల పేర్లు తెలుపండి.

## నేనివి చేయగలనా?

- పద్యాలను భావ, రాగయుక్తంగా చదువగలను. అవును / కాదు
- ఇచ్చిన వాక్యాలను చదివి, ప్రశ్నలకు జవాబులు రాయగలను. అవును / కాదు
- పద్యాల ఆధారంగా ద్విత్వ, సంయుక్త, సంశ్లేష అక్షరాలను పట్టికలో రాయగలను. అవును / కాదు
- ఇచ్చిన వాక్యాలలో విభక్తి ప్రత్యయాల కింద గీత గీయగలను. అవును / కాదు

**సూక్తి**

**పుస్తకాలు లేని ఇల్లు**

**కిటికీలు లేని గదిలాంటిది.**

SCERT, TELANGANA

# విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలు

## I. విని అర్థం చేసుకోవడం, ఆలోచించి మాట్లాడడం

- గేయాలు, కథలు విని అర్థంచేసుకోగలగాలి.
- విన్న అంశం గురించి ఎవరు? ఏమిటి? ఎక్కడ? ఎలా? ఎందుకు? వంటి ప్రశ్నలకు జవాబులు ఇవ్వగలగాలి.
- తెలిసిన వాటి గురించి స్వేచ్ఛగా మాట్లాడగలగాలి..
- బొమ్మల ఆధారంగా మాట్లాడగలగాలి. అనగా ఎవరున్నారు? ఏం జరుగుతున్నది? ఏం చేస్తున్నారు? వంటి అంశాలు చెప్పగలగాలి.
- గేయాలను అభినయంతో పాడగలగాలి. పద్యాలను భావ, రాగయుక్తంగా చదువగలగాలి.
- తెలిసిన కథలు సొంతమాటల్లో చెప్పగలగాలి. పద్యాలకు తాత్పర్యం చెప్పగలగాలి.
- చెప్పిన పదాలను జాగ్రత్తగా విని అక్షరాలను చెప్పగలగాలి. సూచనలకు అనుగుణంగా స్పందిచగలగాలి.
- వింటున్నప్పుడు అక్షరాల మధ్య ధ్వని భేదాలను గుర్తించగలగాలి.

## II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకోవడం

- గేయాలలోని ప్రాసపదాలను గుర్తించగలగాలి. సంబంధం ఉన్న పదాలను జతచేసి రాయగలగాలి.
- ఇచ్చిన పదాలను, వాక్యాలను ధారాళంగా చదువగలగాలి.
- ఇచ్చిన వాక్యాలను చదివి పాఠం ఆధారంగా వరుసక్రమంలో ఉంచగలగాలి.
- ఇచ్చిన వాక్యాలను, పేరాను, లేఖను, పట్టికను చదివి సూచనలకు అనుగుణంగా జవాబులను రాయగలగాలి.
- తారుమారైన గేయపాదాలను సరిచేయగలగాలి.
- బొమ్మలను పదాలతో జతపరచగలగాలి, పదాలు చదువగలగాలి. బొమ్మలను చూసి సరైన పేరును గుర్తించగలగాలి.
- ఇచ్చిన అక్షరాలను విడివిడిగా మరియు కలిపి పదాలుగా చదువగలగాలి. వర్ణమాలలో అక్షరాలను గుర్తించగలగాలి.
- పదంలోని అక్షరాల సంఖ్య ఆధారంగా పదాలు తయారుచేయగలగాలి.

SCERT TELANGANA

- గీతగీసిన అక్షరాల మధ్య తేడాను గమనిస్తూ చదువగలగాలి. రూప భేదాలను గుర్తించాలి.
- వాక్యాలను చదివి తప్పుగా ఉన్న పదాన్ని సరిచేసి రాయగలగాలి.

## III. రాయడం

- బొమ్మల ఆధారంగా అక్షరాలను, పదాలను రాయగలగాలి.
- పట్టిక ఆధారంగా వీలైనన్ని వాక్యాలను రాయగలగాలి.
- చిత్రాన్ని చూసి పదాలు, పదాలతో వాక్యాలను రాయగలగాలి.
- ప్రశ్నలకు జవాబులను తప్పుల్లేకుండా సొంతంగా రాయగలగాలి.

## IV. సృజనాత్మకత

- బొమ్మను చూసి ఊహించి సంభాషణ కథ చెప్పగలగాలి. రాయగలగాలి.
- ఇచ్చిన అంశానికి అనుగుణంగా గ్రీటింగ్ కార్డ్ తయారు చేయగలగాలి.
- పోస్టర్‌ను తయారుచేసి ప్రదర్శించగలగాలి.
- ఇచ్చిన అంశం ఆధారంగా లేఖ రాయగలగాలి.

## V. పదజాలం

- సూచనలకు అనుగుణంగా భాషాక్రీడలు ఆడగలగాలి. సందర్భోచితంగా పదాలను రాయగలగాలి.
- పదాలకు అర్థాలు, సొంతవాక్యాలు చెప్పగలగాలి. రాయగలగాలి.
- ఒక పదానికి సంబంధించిన పదాలు (మైండ్ మాపింగ్) రాయగలగాలి.
- పదాల వరుసలో సరైన పదాన్ని గుర్తించగలగాలి.
- గళ్లలోని అక్షరాలతో పదాలను రాయగలగాలి.
- పదాల వరుసలో సంబంధంలేని పదాన్ని గుర్తించగలగాలి.
- సూచనల ఆధారంగా పదాలను వెతికి రాయగలగాలి.
- సందర్భాలను బట్టి అర్థాలను గ్రహించగలగాలి. తిరిగి ఉపయోగించగలగాలి.

## VI. భాషను గురించి తెలుసుకుందాం

- అచ్చులు, హల్లులు, హ్రస్వాలు, దీర్ఘాలు, అల్పప్రాణాలు, మహాప్రాణాలు, భాషాభాగాలు, విభక్తులు మొదలగు వాటిని అర్థం చేసుకోగలగాలి. గుర్తించగలగాలి.

SCERT, TELANGANA